# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :194 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 03-10-2024 | పేజీలు:4 వెల: 2.00


## కుక్కలకు ఉంటే విశ్వాసం కూడా.. కొందరికి ఉండదు..

విజయవాడ:తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు రైతులపై వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే పార్టీ శ్రేణుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్న ఆయన ఆ అసహనాన్ని రైతులపై చూపించారు. కుక్కలకు ఉండే విశ్వాసం కూడా.. రైతులకు ఉండదన్న అర్థం వచ్చేలా వ్యాఖ్యలు చేశారు.తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు దూషించడంతో చిట్యాల సర్పంచ్ తుమ్మలపల్లి శ్రీనివాసరావు సతీమణి ఆత్మహత్యకు యత్నించడం ఇటీవల దుమారం రేపింది. దీంతో ఎమ్మెల్యే తీరుకు నిరసనగా తిరువూరు టీడీపీ నేతలు ధర్నాలు చేశారు. అధిష్ఠానానికి కూడా ఫిర్యాదు చేశారు. దీంతో తనపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టాలని ఆందోళన జరిగింది. ఈ కోరనే ఓ సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే కొలికిపూడి వివాదంపై వ్యాఖ్యలు చేశారు.'ఎన్నికల ఫలితాల వెల్లడికి ముందే లక్షల రూపాయలు పెట్టి పంట కాలువల్లో పూడిక తీయించానని కొలికిపూడి గుర్తు చేశారు. అదంతా రైతుల కోసమే చేశానని చెప్పారు.

## స్వచ్ఛ భారత్‌కు పదేళ్లు పూర్తి..ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసలు



న్యూఢిల్లీ,నేడు గాంధీ జయంతి. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా గాంధీజికి ప్రత్యేక నివాళులు అర్పిస్తున్నారు. అక్టోబర్ 2తో స్వచ్ఛ భారత్ అభియాన్‌కు 10 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఢిల్లీ నుంచి కోట్లాది మంది భారతీయులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. మహాత్మా గాంధీ కలలుగన్న పరిశుభ్ర భారతావనిని సాధించడమే లక్ష్యంగా..నేడు గాంధీ జయంతి. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా గాంధీజికి ప్రత్యేక నివాళులు అర్పిస్తున్నారు. అక్టోబర్ 2తో స్వచ్ఛ భారత్ అభియాన్‌కు 10 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఢిల్లీ నుంచి కోట్లాది మంది భారతీయులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.నేడు గాంధీ జయంతి. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా గాంధీజికి ప్రత్యేక నివాళులు అర్పిస్తున్నారు. అక్టోబర్ 2తో స్వచ్ఛ భారత్ అభియాన్‌కు 10 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఢిల్లీ నుంచి కోట్లాది మంది భారతీయులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.మహాత్మా గాంధీ కలలుగన్న పరిశుభ్ర భారతావనిని సాధించడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని గాంధీ జయంతి సందర్భంగా 2014, అక్టోబర్ 2న ప్రధాని మోదీ స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. అయితే స్వచ్ఛ భారత్ మిషన్ నేటితో పదేళ్ల పూర్తి చేసుకుంది.మహాత్మా గాంధీ కలలుగన్న పరిశుభ్ర భారతావనిని సాధించడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని గాంధీ జయంతి సందర్భంగా 2014, అక్టోబర్ 2న ప్రధాని మోదీ స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. అయితే స్వచ్ఛ భారత్ మిషన్ నేటితో పదేళ్లు పూర్తి చేసుకుంది.స్వచ్ఛ భారత్ అభియాన్ 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు ప్రధాని ప్రశంసించారు. ఈ ఉద్యమం విజయవంతం కావడానికి కృషి చేసిన వారందరికీ నా వందనాలు" అని సోషల్ మీడియా హ్యాండిల్‌లో పోస్ట్ చేశారు. అయితే స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత విషయంలో ఎన్నో విజయాలు సాధించామని, దేశంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛభారత్‌ను స్వాగతించి వారి వారి పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేందుకు ఎంతో కృషి చేశారన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి ఎంతో మద్దతు ఇచ్చారని ప్రశంసించారు.స్వచ్ఛ భారత్ అభియాన్ 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు ప్రధాని ప్రశంసించారు. ఈ ఉద్యమం విజయవంతం కావడానికి కృషి చేసిన వారందరికీ నా వందనాలు" అని సోషల్ మీడియా హ్యాండిల్‌లో పోస్ట్ చేశారు. అయితే స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత విషయంలో ఎన్నో విజయాలు సాధించామని, దేశంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛభారత్‌ను స్వాగతించి వారి వారి పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేందుకు ఎంతో కృషి చేశారన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి ఎంతో మద్దతు ఇచ్చారని ప్రశంసించారు.అయితే స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రారంభించి 10 ఏళ్లు పూర్తవుతుండగా, నేడు గాంధీ జయంతి నేపథ్యంలో చిన్నారులతో కలిసి ప్రధాని మోదీ స్వచ్ఛతా కార్యక్రమాన్ని చేపట్టారు. మీ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అభ్యర్థించారు.అయితే స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రారంభించి 10 ఏళ్లు పూర్తవుతుండగా, నేడు గాంధీ జయంతి నేపథ్యంలో చిన్నారులతో కలిసి ప్రధాని మోదీ స్వచ్ఛతా కార్యక్రమాన్ని చేపట్టారు. మీ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అభ్యర్థించారు.ఈ చర్య స్వచ్ఛ భారత్ స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోడీ అన్నారు. స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమం గత దశాబ్దంలో భారతదేశం సాధించిన పరిశుభ్రత విజయాలను మోడీ తెలియజేశారు.ఈ చర్య స్వచ్ఛ భారత్ స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోడీ అన్నారు. స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమం గత దశాబ్దంలో భారతదేశం సాధించిన పరిశుభ్రత విజయాలను మోడీ తెలియజేశారు.

## గాంధీ,శాస్త్రిలకు కేటీఆర్ నివాళి



హైదరాబాద్,అక్టోబర్2: కాంగ్రెస్ ప్రభుత్వం అమానవీయంగా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బలహీనుల పట్ల కర్కశత్వంతో వ్యవహరించాల్సిన అవసరం లేదని హితవు పలికారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్ర పటాలకు కేటీఆర్, ఇతర బీఆర్ఎస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సత్యాగ్రహంతో ప్రపంచాన్ని మేల్కొలిపిన గొప్ప మహనీయుడు అని కొనియాడారు. నెల్సన్ మండేలా లాంటి నాయకులకు స్ఫూర్తినిచ్చిన గొప్ప వ్యక్తి గాంధీజీ అని అన్నారు. సమాజంలో ఉండే అత్యంత బలహీనమైన వ్యక్తిని, ఆ సమాజం, ఆ ప్రభుత్వం ఎట్లా ఆదరిస్తున్నదనే దాన్నిబట్టి ఆ ప్రభుత్వం, వ్యవస్థ యొక్క గొప్పతనం తెలుస్తుందని మహాత్మా గాంధీ గారు స్వయంగా చెప్పారని కేటీఆర్ తెలిపారు. ఈ మాట సరిగ్గా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇప్పుడు గుర్తు చేయాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో రాష్ట్రంలోని పేదలు బాధపడుతున్నారని అన్నారు. ప్రభుత్వ అమానవీయ పాలనపై ఢిల్లీలోని ప్రస్తుత గాంధీలు స్పందించాలని కోరారు. డీపీఆర్ లేకుండా ఇండ్లు కూలగొట్టే ప్రయత్నాలను విరమింపజేయాలని విజ్ఞప్తిచేశారు. దీనిపై మానవత్వంతో ముందడుగు వేయాలన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్



తిరుమల,అక్టోబర్ 2: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన పవన్... దీక్ష విరమణ కోసం తిరుమలకు వచ్చారు. మంగళవారం కాలిబాటన తిరుమలకు వచ్చిన ఉపముఖ్యమంత్రి బుధవారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. తన ఇద్దరు కుమార్తెలతో కలిసి మహాద్వారం గుండా ఆలయంలోకి పవన్ ప్రవేశించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఆయనకు టీటీడీ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం తన ఇద్దరు కుమార్తెలతో కలిసి పవన్ శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం సమయంలో వారాహి డిక్లరేషన్ బుక్‌ను స్వామి వారి పాదాల వద్ద ఉంచి ఆశీస్సులు పొందారు. ఆ పుస్తకాన్ని చేత పట్టుకొని ఆలయం వెలుపల మీడియాకు ప్రత్యేకంగా చూపించారు. సనాతన ధర్మానికి సంబంధించిన అంశాలతో బుక్‌ను రూపొందించినట్లు సమాచారం. గురువారం వారాహి సభలో పుస్తకంలోని అంశాలను ప్రజలకు డిప్యూటీ సీఎం తెలియజేయనున్నారు. దర్శనం తర్వాత అన్నదానం కేంద్రం వద్దకు చేరుకున్నారు. అన్నప్రసాదంలో అన్నప్రసాదాన్ని పవన్ స్వీకరించారు. అన్నదానంలో తనిఖీలు ముగించి అక్కడి నుంచి గాయత్రి నిలయానికి పవన్ కళ్యాణ్ బయలుదేరి వెళ్లారు. కాగా.. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెద్ద కూతురు ఆద్య, కుమారుడు అకీరా నందన్ తరచూ మీడియా ముందుకు రావడంతో వారిద్దరూ అందరికీ సుపరిచితమే. అయితే పవన్ తన చిన్న కుమార్తె పలీనా అంజని కొణిదెలను మాత్రం తొలిసారి మీడియా ముందుకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పలీనా అంజని తిరుమల శ్రీవారి దర్శనానికి డిక్లరేషన్ ఇచ్చారు. పలీనాతో డిక్లరేషన్ పత్రాలపై పవన్ సంతకాలు చేయించారు. టీటీడీ ఉద్యోగులు తీసుకువచ్చిన డిక్లరేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. అయితే పలీనా అంజని మైనర్ అయినందున తండ్రిగా పవన్ కళ్యాణ్ కూడా ఆ పత్రాలపై సంతకాలు చేశారు. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనలో మీడియాపై టీటీడీ ఆంక్షలు విధించింది. ఆలయం వద్ద గొల్లమండపంకే మీడియాను పరిమితం చేసింది. పవన్ కళ్యాణ్ ఆలయం వెలుపలకి వచ్చిన సమయంలోనూ మీడియాను బయటకు రాకుండా టీటీడీ అధికారులు అడ్డుకున్నారు. అటు అన్నదాన సముదాయంలోకి మీడియాకు నో ఎంట్రీ విధించారు. ఈ క్రమంలో టీటీడీ, భద్రతా సిబ్బంది తీరుకు నిరసనగా మీడియా ప్రతినిధులు ఆందోళనకు దిగారు...కాగా.. ప్రాయశ్చిత్త దీక్షను విరమించేందుకు నిన్న మధ్యాహ్నమే పవన్ తిరుమలకు చేరుకున్నారు. గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరిన పవన్ మధ్యాహ్నం 3.30 గంటలకు రేణిగుంట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. నడకమార్గం ద్వారా తిరుమలకు వెళ్లాలనుకున్న ఆయన.. ఎయిర్‌పోర్టు నుంచి అలిపిరి పాదాల మండపం వద్దకు చేరుకున్నారు. భద్రతా సమస్య ఉన్న నేపథ్యంలో రోడ్డు మార్గం ద్వారా తిరుమలకు వెళ్లాలని పోలీసులు సూచించారు. దీంతో అలిపిరి నుంచి తిరుపతిలోని శ్రీపద్మావతి అతిథిగృహానికి చేరుకున్నారు. మెట్ల మార్గంలో వెళ్లి దీక్ష విరమించనున్నట్టు ఇదివరకే ప్రకటించడంతో... సాయంత్రం 4.50 ప్రాంతంలో అలిపిరి చేరుకున్నారు. అలిపిరి పాదాల మండపం వద్ద సాష్టాంగ నమస్కారం చేసి పటిష్ఠ భద్రత మధ్య పవన్ కళ్యాణ్ నడక మొదలుపెట్టారు. రెండు మోకాళ్లకు బెల్టులు (నీ క్యాప్) ధరించారు. అయినప్పటికీ మెట్లు ఎక్కేక్రమంలో పవన్‌లో అలసట కనిపించింది. మధ్యమధ్యలో ఎక్కువ విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చింది. మోకాళ్ల పర్వతం వరకు వేగంగా నడిచారు. అక్కడ కాళ్ల నొప్పి తీవ్రం కావడంతో ఫిజియోథెరపీ తీసుకోవాల్సి వచ్చింది. ఒకదశలో మోకాళ్ల పర్వతం నుంచి వాహనంలో తిరుమలకు వెళతారన్న ప్రచారం జరిగింది. దీనికి అనుగుణంగా సిబ్బందీ అప్రమత్తం అయ్యారు. అయితే, ఏడో మైలు నుంచి నెమ్మదిగా నడుచుకుంటూ రాత్రి 9.20 గంటల ప్రాంతంలో తిరుమలకు చేరుకున్నారు. వాహనాలు సిద్ధంగా ఉంచినప్పటికీ ఆర్టీసీ బస్టాండు వరకు నడిచారు. అప్పటికే అభిమానులు పెద్దఎత్తున చేరుకోవడంతో ఆర్టీసీ బస్టాండు నుంచి వాహనంలో గాయత్రి సదన్‌కు చేరుకున్నారు. రాత్రికి అక్కడే బస చేశారు. ఇదిలా ఉండగా.. తిరుమల లడ్డూ అపవిత్రంపై జనసేన నేతలు ప్రాయశ్చిత్త దీక్షలు చేపట్టారు. ఈ క్రమంలో తిరుమలకు వచ్చిన పవన్ కళ్యాణ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. కుమార్తెలు ఆద్య, పొలెనా అంజన, దర్శకుడు త్రివిక్రమ్, ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయితో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం ప్రాయశ్చిత్త దీక్షను విరమించారు. గొల్ల మండపంలో పండితులు ఆయనకు వేదాశీర్వచనం చేశారు.

## స్పష్టంగా హామీ ఇస్తున్నా..! తిరుమలలో స్వచ్ఛమైన లడ్డూ తయారీ



విజయవాడ:తిరుమలలో స్వచ్ఛమైన లడ్డు తయారు చేసి భక్తులకు అందించే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు..ఇందుకు నేను స్పష్టంగా హామీ ఇస్తున్నానని అన్నారు. తిరుమల వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధోరణి హేయమైందని మండిపడ్డారు.. స్వచ్ఛమైన నెయ్యి కేజీ 319 రూపాయలకు లభిస్తుందా..? అది నెయ్యా అని ప్రశ్నించారు వీర్రాజు.. బీజేపీ డిమాండ్ కు వైఎస్ జగన్ సమాధానం చెప్పాలని అన్నారు. అన్నవరంలో కిలో నెయ్యి 520 రూపాయలకు తీసుకుంటుంటే.. తిరుపతిలో నెయ్యి 319 రూపాయలు తీసుకుంటున్నారని విమర్శించారు. అంతేకాదు.. అన్నవరం ప్రసాదం నెయ్యి మంచిదా%ా%? తిరుమల లడ్డూ నెయ్యి చెడ్డదా ? అని ప్రశ్నించారు.ఇక, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రముఖ దేవాలయాల్లో అవకతకులు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు సోము వీర్రాజు.. ప్రసాదాలు తయారీ కోసం కొనే పదార్థాలు కొన్ని విషయంలో ప్రభుత్వం స్పష్టంగా ఆలోచించాలని కోరారు. టీటీడీ బడ్జెట్ 6000 కోట్ల రూపాయలు అయితే లడ్డూ ప్రసాదానికి 600 కోట్లు ఖర్చు చేస్తున్నారని అన్నారు. లడ్డూ ప్రసాదానికి కేవలం 10 శాతం మాత్రమే ఖర్చు చేయడం దారుణమని దుయ్యబట్టారు.. అన్నవరంలో నెయ్యి 520 రూపాయలకు ఎందుకొంటున్నారని ప్రశ్నించారు. దీనిపై పెద్ద ఎత్తున చర్చ జరగాలని అన్నారు. అన్ని ప్రముఖ దేవాలయాల్లో న్యాయమేని ప్రసాదాన్ని అందించే విధంగా ఆలోచన చేయాలని.. ఇందుకోసం బీజేపీ ఆలోచన చేస్తుందని అన్నారు. తిరుమల లడ్డూ తయారీలో నెయ్యి కల్తీపై రాష్ట్ర ప్రభుత్వం సిట్ ద్వారా దర్యాప్తు చేపట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటే వాటికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు..

## సీఎం రేవంత్ సొంత జిల్లాలో ఇలా జరిగిందేంటి?



హైదరాబాద్,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూకుడుగా ఉంటున్నారు. పాలనపరంగా డౌన్ టు ఎర్త్ అనేలా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడి సుమారు 11 మాసాలు కావస్తున్న నేపథ్యంలో ఇప్పటి వరకు ఆయనపై ఎలాంటి మరకలు అంటలేదు. ఆయన మంత్రి వర్గంపైనా ఎలాంటి విమర్శలు లేవు. పైగా ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కూడా అమలు చేసేందుకు ఉత్సాహంగా ముందుకు సాగుతున్నారు. మహిళలకు ఫ్రీబస్సు ప్రయాణం కల్పించారు. రైతులకు రుణాల మాఫీ చేస్తున్నారు. మరోవైపు ఉద్యోగాలను కూడా భర్తీ చేస్తున్నారు.ఇంకోవైపు.. హైదరాబాద్ ను సుందరీకరించే పనిని చేపట్టారు. నగరాన్ని నందనవనం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇలా తనదైన శైలిలో దూకుడుగా ఉన్న సీఎం రేవంత్‌కు సొంత జిల్లా నాగర్‌కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తిలో భారీ షాక్ తగిలింది. ఇక్కడ జరిగిన కార్మిక సంఘాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చిత్తుగా ఓడిపోయాడు. ఈ అభ్యర్థి తరఫున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు రంగంలో కి దిగినా ఎలాంటి ప్రభావం చూపించలేక పోయారు. అంతేకాదు.. రేవంత్ పాలనను కూడా ఎన్నికల సమయంలో ప్రచారం చేశా రు. అయినా.. కార్మికులు మాత్రం ప్రధాన ప్రతిపక్షం బీఆర్ ఎస్ అనుబంధ విభాగానికి కార్మికులు మద్దతు పలికారు.

ఏం జరిగింది?

నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలంలోని స్పిన్నింగ్ మిల్లులో కార్మిక సంఘం ఎన్నికలు జరిగాయి. కార్మికశాఖ డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో మొత్తం 450 మంది కార్మికులు పాల్గొన్నారు. వీరిలో 439 ఓట్లు వేశారు. అయితే.. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ కేవీ (బీఆర్ఎస్ అనుబంధ కార్మిక విభాగం) బలపర్చిన అభ్యర్థి సూర్యప్రకాశ్ రావుకు 251 ఓట్లు వచ్చాయి. ఇక, కాంగ్రెస్ పార్టీ మద్దతుతో బరిలో నిలిచిన ఐఎన్‌టీయూసీ(కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం) అభ్యర్థి ఆనంద్‌కుమార్ కు 183 ఓట్లు వచ్చాయి. దీంతో ఆయన ఓడిపోయారు. ఈ పరిణామాలపై కాంగ్రెస్ నేతలు విస్మయం వ్యక్తం చేస్తుండగా.. బీఆర్ ఎస్ నాయకులు మాత్రం సంబరాలు చేసుకుంటున్నారు.

### వడ్డీల పేరుతో వేధిస్తే కఠిన చర్యలు

అమరావతి, వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని ఏపీ హోంమంత్రి అనిత హెచ్చరించారు. ఏలూరు కాల్ మనీ ఘటనపై ఆమె స్పందించారు. కిస్తీలకు ముందే వడ్డీ కోత, సమయం దాటితే డబుల్ కిస్తీ పేరుతో చేసే కాల్ మనీ వ్యవహారంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక వడ్డీలు, అక్రమ వసూళ్లతో వేధిస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటివి జరగకుండా ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రోజూవారీ వడ్డీ పేరుతో సామాన్య ప్రజలను జలగల్లా పీల్చిపిప్పి చేసే వారిని సహించబోమన్నారు. వసూళ్ల పేరుతో అమాయకులను బలిచేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని చెప్పారు. వడ్డీ వ్యాపారాలను సీరియస్‌గా తీసుకున్నామని మంత్రి అనిత తెలిపారు.

## హైడ్రా ఆర్డినెన్స్ కు గవర్నర్ ఆమోద ముద్ర




హైదరాబాద్ : విపత్తు స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ-హైడ్రాకి విస్తృతాధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. రాజముద్ర పడటంతో ఇకపై హైడ్రా చేపట్టే అన్ని కార్యకలాపాలకు చట్టబద్ధత లభించింది. ఆ చట్టాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించనున్నారు. అప్పటివరకు హైడ్రాకి ఈ ఆర్డినెన్స్ రక్షణగా ఉండనుంది.ఇది ఇలా ఉంటే ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఆర్డినెన్స్‌పై గవర్నర్ పలు సందేహాలు వ్యక్తం చేయగా పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ నివృత్తి చేయడంతో జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు, ఆటస్థలాలు సహా ప్రభుత్వ ఆస్తులను సంరక్షించడం సహా ప్రకృతి వైపరీత్యాల సమయంలో రక్షణ చర్యలు, భారీ వర్షాలు వచ్చినప్పుడు ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకొని క్రమబద్ధీకరించడం, అగ్నిమాపక శాఖ సేవలకు ఎన్?ఓసీ జారీ తదితర లక్ష్యాలతో జులై 19న జీవో ఎమ్?ఎస్ 99 ద్వారా రాష్ట్రప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది.రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా పరిధిలో ఓఆర్?ఆర్? వరకు ఉన్న ప్రాంతాన్ని హైడ్రా పరిధిలో చేర్చారు. హైడ్రా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్తుల పరిరరక్షణ విభాగం, విపత్తు నిర్వహణ విభాగాలు ఇప్పటికే పనిచేస్తుండగా, ఆర్డినెన్స్‌తో మరిన్ని కీలక అధికారాలు హైడ్రాకు దాఖలుపడ్డాయి. ఆ విభాగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఇటీవలే పలువురు ఉన్నతాధికారులు, సిబ్బందిని ప్రభుత్వం కేటాయించింది.ఆక్రమణలను పరిశీలించడం, నోటీసులివ్వడం, ప్రభుత్వ స్థలాల్లోని ఆక్రమణల తొలగింపు అధికారం కల్పించే జీహెచ్ఎంసీ చట్టం-1955లోని సెక్షన్ 374బీ ని ఆర్డినెన్స్‌లో చేర్చారు. అనధికారిక ప్రకటనలకు జరిమానాలు విధించే అధికారం హైడ్రాకు బదిలీ అయింది. పురపాలక చట్టం-2019 ప్రకారం సంబంధిత కార్పొరేషన్, మున్సిపాలిటీ కమిషనర్‌కి ఉన్న అధికారాలు, బీపాస్ చట్టం-2020 ప్రకారం జోనల్ కమిషనర్ నేతృత్వంలోని జోనల్ టాస్క్‌ఫోర్స్ కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా టాస్క్‌ఫోర్స్‌కు ఉన్న అధికారాలను హైడ్రాకు ఇచ్చారు.హెచ్ఎండీఏ చట్టం-2008లోని పలు సెక్షన్ల కింద కమిషనర్‌కు ఉన్న అధికారం, భూ ఆదాయ చట్టంలోని సెక్షన్ 1317ఎఫ్ ప్రకారం ఆక్రమణల తొలగింపు, ఆస్తుల పరిరక్షణకి ఆర్డీవో, కలెక్టర్‌కు ఉన్న అధికారాలు, అవే అంశాలకు సంబంధించి నీటిపారుదల చట్టంలోని అధికారాలు, జీవో ఎం.ఎస్-67 ద్వారా 2002లో యూడీఏ/ఎగ్జిక్యూటివ్ అధికారికిచ్చిన అధికారాలని హైడ్రాకు కట్టబెట్టారు.భూ ఆక్రమణ చట్టం-1905లోని పలు సెక్షన్ల కింద జిల్లా కలెక్టర్, తహసీల్దార్, డీటీకి ఉన్న అధికారాలు, వాల్టా చట్టం-2002, తెలంగాణ బిల్డింగ్ రూల్స్, ఫైర్ సర్వీసెస్ చట్టంలోని పలు అధికారాలను హైడ్రాకి వర్తింపజేశారు. నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో జాప్యానికి తావు లేకుండా హైడ్రా కొత్త అధికారాలతో స్వయంగా చర్యలను సకాలంలో తీసుకోగలుగుతుంది.

సంపాదకీయం

గురువారం 03-10-2024

# వ్యవస్థీకృత అవినీతి

ఎన్నికల బాండ్ల వ్యవహారంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పలువురు బిజెపి జాతీయ, కర్ణాటక రాష్ట్ర సీనియర్ నేతలపై బెంగళూరులో శనివారం నమోదైన కేసు బిజెపి వ్యవస్థీకృత అవినీతికి మచ్చుతునక. నిర్మలమ్మ అధికార దుర్వినియోగానికి పాల్పడి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇ.డి.)తో పారిశ్రామికవేత్తలను బెదిరించి ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బిజెపికి నిధులు సమకూర్చారన్నది అభియోగం. దేశ వ్యాప్తంగా సంచలనం కలిగించిన ఈ కేసు నమోదు వెనుక జనధికార సంఘర్ష పరిషత్‌కు చెందిన ఆదర్శ్ ఆర్ అయ్యర్ మడమ తిప్పని పోరాటం చెప్పుకోతగ్గది. ఈ ఏడాది మార్చి 30న తిలక్‌నగర్ పోలీసులను ఆయన ఆశ్రయించగా పట్టించుకోలేదు. బెంగళూరు సౌత్ డిసిపి దగ్గరకెళ్లినా ఫలితం లేదు. దాంతో ఎంపిలు, ఎంఎల్‌ఎలపై క్రిమినల్ కేసుల కోసం కర్ణాటకలో ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయస్థానంలో ఏప్రిల్‌లో ఫిర్యాదు చేయగా విచారణ జరిపి ఎఫ్‌ఐఆర్ నమోదుకు కోర్టు శుక్రవారం ఆదేశించిచడంతో అదే తిలక్‌నగర్ పోలీసులు శనివారం కేసు నమోదు చేయాల్సి వచ్చింది. కేసులో మొదటి నిందితులు (ఎ1) నిర్మలా సీతారామన్ కాగా ఎ2 ఇ.డి., ఎ3 బిజెపి కేంద్ర పదాధికారులు, ఎ4 బిజెపి కర్ణాటక రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు నళిన్ కుమార్ కటీల్, ఎ5 ప్రస్తుత బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బివై విజయేంద్ర, ఎ6 రాష్ట్ర బిజెపి పదాధికారులు. నిందితుల జాబితాలో కేంద్ర మంత్రి జెపి నడ్డా పేరు కూడా ఉందని బయటికొచ్చింది.కేంద్రంలో బిజెపి పాలనలోకొచ్చాక కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయాలకు ఎంతగా బరితెగించి వాడుకుంటున్నారో చూస్తున్నాం. సిబిఐ, ఇడి వంటి వాటిని ప్రయోగించి ప్రత్యర్థి పార్టీల కీలక నాయకులను భయపెట్టి లొంగదీసుకునేందుకు ప్రయత్నించడం, దారికి రాని వారిపై కక్ష కట్టి మరీ వేధించడం, అక్రమ కేసులకు, అరెస్టులకు పాల్పడటం మోడీ ప్రభుత్వానికి నిత్యకృత్యమైపోయింది. అలాంటి నీతిబాహ్యమైన చర్యలతో పార్టీ నిధులనూ పోగేసుకుంటున్నారని తాజాగా బెంగళూరు కేసుతో ధ్రువపడింది. పారిశ్రామికవేత్తలపైనా, కార్పొరేట్ కంపెనీల అధిపతులపైనా, సిఇఓలు, మేనేజింగ్ డైరెక్టర్లు, టాప్ ఎగ్జిక్యూటివ్‌లపై ఇ.డి.తో దాడులు చేయించి, ఆస్తులు స్వాధీనం చేసుకొని, వివిధ పద్ధతుల్లో బెదిరించి, పార్టీ పేరిట ఎలక్టోరల్ బాండ్లను కొనిపించి రూ.8 వేల కోట్లకుపైన లూటీ చేశారన్న ఫిర్యాదుదారుని అభియోగాలను చూస్తే బిజెపి నైజమేంటో బోధపడుతుంది. ఈ దోపిడీకి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఇ.డి.ని సాధనంగా ఉపయోగించారు. ఇది అధికార దుర్వినియోగం, క్విడ్‌ప్రోకో, రాజకీయ అవినీతి కాక ఇంకేమిటి?బిజెపి ప్రభుత్వం 2017లో ఎలక్టోరల్ బాండ్స్ స్కీం తెచ్చినప్పుడే విపక్షాలు సందేహించాయి. సిపిఎం, మరికొన్ని పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఎలక్టోరల్ బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని, సమాచార హక్కు చట్ట ఉల్లంఘనేనని, క్విడ్‌ప్రోకోకు దారి తీస్తుందని సుప్రీం కోర్టు ఈ ఏడాది ఫిబ్రవరి 15న ఆ స్కీంను రద్దు పర్చింది. ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెబ్‌సైట్‌లో ప్రజలకు బహిర్గతం చేయాలని ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. అయినప్పటికీ సార్వత్రిక ఎన్నికలు ముగిసే వరకు వివరాలు బయట పెట్టకుండా ఉండేందుకు ఎస్‌బిఐని, ఇ.సిని మోడీ సర్కారు ఎంతగా ప్రభావితం చేసిందో యావత్ దేశం గమనించింది. బెంగళూరు కేసుతో ఎలక్టోరల్ బాండ్లపై సుప్రీంకోర్టు, ప్రతిపక్షాలు వ్యక్తపర్చిన భయాందోళనలు వాస్తవమేనని రూఢ అయింది. ఎస్‌బిఐ, ఇసి వివరాల మేరకు ఎలక్టోరల్ బాండ్ల అమ్మకాల ద్వారా రూ.16 వేల కోట్ల విరాళాలు పార్టీలకు అందితే వాటిలో సింహభాగం బిజెపి గల్లాలో పడ్డాయి. దీన్నిబట్టే ఎలక్టోరల్ బాండ్లు ఎవరికి ఉపయోగపడ్డాయో అర్థమవుతుంది. పార్టీ నిధుల కోసం కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగించడం స్వతంత్ర భారత దేశంలో మోడీ ప్రభుత్వంలోనే చోటు చేసుకుంది. తమది నిఖార్సయిన అవినీతి రహిత సచ్ఛీల పార్టీ, ప్రభుత్వం అని డబ్బా కొట్టుకొనే బిజెపి నేతలకు, మోడీకి బెంగళూరు కేసు తిరుగులేని సవాల్. ఎఫ్‌ఐఆర్‌తోనే అంతా అయిపోలేదు. నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి వాస్తవాలు వెలికితీసి అసలైన దోషులకు శిక్ష పడితేనే ప్రజాస్వామ్యానికి మనుగడ.

# సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటిస్తున్న పశ్చిమాఫ్రికా దేశాలు

సెంట్రల్ డెస్క్:పశ్చిమాఫ్రికాలో చాలా భాగం ఫ్రెంచి సామ్రాజ్యవాదుల వలస పెత్తనం కింద నడిచింది. ప్రస్తుతం అక్కడ అన్నీ స్వతంత్ర దేశాలే అయినా, భారతదేశం బ్రిటిష్ వలస పాలన నుండి విడగొట్టుకున్న మాదిరిగా ఆ దేశాలు ఫ్రెంచి సామ్రాజ్యవాద పెత్తనం నుండి విడగొట్టుకోలేదు. ఇప్పటికీ ఆ మాజీ ఫ్రెంచి వలస దేశాల కరెన్సీలు ఫ్రాంక్‌తో స్థిర మారకపు రేటును కొనసాగిస్తున్నాయి. దాని పర్యవసానంగా ఆ దేశాలు తమవైన స్వంత ఆర్థిక వ్యవస్థగాని, ద్రవ్య విధానంగాని అమలు చేయగలిగే స్థితిలో లేవు. ఒకవేళ అలా గనుక స్వంత విధానాలను అనుసరిస్తే ఫ్రాంక్‌తో ఉన్న స్థిర మారకపు రేటు దెబ్బ తింటుంది. ఇక ఆ దేశాల విదేశీ మారకపు నిల్వలు ఆ ఫ్రాన్స్ తన దగ్గరే అట్టిపెట్టుకుంది. భారతదేశం బ్రిటన్‌కు వలసగా ఉన్న కాలంలో మన విదేశీ మారకపు ద్రవ్య నిల్వలను బంగారం రూపంలో బ్రిటన్ తన వద్ద ఉంచుకునేది. ఇప్పుడు ఫ్రాన్స్ పశ్చిమ దేశాల విషయంలో అదే విధంగా వ్యవహరిస్తోంది. పశ్చిమాఫ్రికా దేశాలు స్వతంత్రం పొందినట్టు అంగీకరించినా, వాటి ఆర్థిక విధానాలను ఇప్పటికీ తానే అదుపు చేస్తోంది. ఇక ఆ దేశ సహజ వనరులు, ఖనిజ సంపద యావత్తు సామ్రాజ్యవాద దేశాలలో బహుళజాతి సంస్థల ఆధీనంలో ఉన్నాయి. అంతటితో ఆగలేదు. ఫ్రాన్స్ సైన్యాలు ఇప్పటికీ పశ్చిమాఫ్రికా దేశాలలో మోహరించి వున్నాయి. మొదట్లో తమ ఆస్తులను, సంపదలను కాపాడుకోవడం కోసం ఆ సైన్యాన్ని అక్కడ ఉంచవలసిందని ఫ్రాన్స్ చెప్పింది. ఆ తర్వాత ఇస్లామిక్ ఉగ్రవాదం ప్రమాదం ముంచుకుంది గనుక దాని నుండి ఆ దేశాలను కాపాడడం కోసం తమ సైన్యాలను అక్కడ ఉంచవలసి వస్తోందని సమర్ధించుకుంది. నిజానికి ఇస్లామిక్ ఉగ్రవాదం ఆ ప్రాంతంలో బలం పుంజుకోడానికి సామ్రాజ్యవాదే కారణం. లిబియా నేత గడాఫీని అంతమొందించే కుట్ర అనంతరమే ఆ ప్రాంతంలో ఇస్లామిక్ ఉగ్రవాదం కొంత బలపడింది. నిజానికి ఆ సైన్యాలు అక్కడ ఉన్నది ఆ దేశాలన్నీ తమ అదుపాజ్ఞల్లో నడిచేలా చేయడం కోసమే. ఒకవేళ ఏదైనా దేశమైనా ఫ్రెంచి సైన్యాలు తమ దేశాన్ని విడిచిపెట్టి వెళ్ళిపోవాలని ఆదేశిస్తే, ఆ విధంగా ప్రభుత్వాన్ని ఉద్దేశించి కూలదోసి తమ తొత్తు ప్రభుత్వాన్ని అక్కడ ఏర్పాటు చేయడానికి ఫ్రాన్స్ వెనుకాడదు. బుర్కినా ఫాసో విషయంలో అదేమాదిరిగా జరిగింది.ఆఫ్రికా దేశాలన్నీ సమైక్యంగా స్వతంత్రంగా ఉండాలని వాంఛించే మార్క్సిస్టు విప్లవకారుడు థామస్ సంకారా బుర్కినా ఫాసోలో అధికారాన్ని ప్రారంభించినప్పుడు ఫ్రెంచి సైన్యాలను తమ దేశాన్ని విడిచిపెట్టి వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నాడు. అప్పుడు అతని స్వంత పార్టీ లోని వ్యక్తులతోనే అతడిని హత్య గావించే కుట్ర పన్నింది ఫ్రాన్స్. ఐతే చాలా దేశాలలో తమకు అనుకూలంగా వ్యవహరిస్తే పార్టీలనే అధికారంలో కూర్చోబెట్టి పరోక్షంగా తన పెత్తనాన్ని ఫ్రెంచి సామ్రాజ్యవాదం కొనసాగిస్తోంది. ఆ పార్టీలు ఏవి అధికారంలో ఉన్నా అవి ఫ్రెంచి సైన్యాలు తమ దేశంలో తిష్ట వేసుకుని వున్న చర్చలోకి రాకుండా చూసుకుంటాయి. ఆ విధంగా అక్కడి ప్రభుత్వాల ఆమోదంతో కొనసాగుతున్నట్టు ఒక ప్రజాస్వామ్య ముసుగు వేసుకుని వ్యవహారాన్ని నడుపుతోంది ఫ్రాన్స్.ఐతే ఇటీవల కొన్ని పశ్చిమాఫ్రికా దేశాల్లో సైన్యం లోకి ప్రవేశించి బలపడిన విప్లవకర శక్తులు అక్కడ ఎన్నికైన తొత్తు ప్రభుత్వాలను సైనిక కుట్రల ద్వారా కూలదోసి సామ్రాజ్యవాద వ్యతిరేక వెల్లువకు తెర తీశాయి. సామ్రాజ్యవాదులు మాత్రం అక్కడ ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం కలిగినట్టు గగ్గోలు పెడుతున్నారు. కానీ ఆ దేశాల్లోని ప్రజానీకం మాత్రం ఈ విప్లవకర సైనిక ప్రభుత్వాలకు మద్దతుగా ఉంది. తాము ఎన్నికల ద్వారా గెలిపించిన ప్రభుత్వం కోసం ఈ సైనిక శక్తులు కుట్ర ద్వారా కూలదోస కోసం ప్రజలు తమ మద్దతు తెలుపుతున్నారు.నిజానికి ఈ దేశాల్లోని పరిణామాలు ప్రస్తుతం అమలౌతున్న ఎన్నికల ప్రజాస్వామ్యానికి ఉన్న పెద్ద లోపాన్ని ఎత్తిచూపుతున్నాయి. మామూలుగా సార్వత్రిక ఓటు హక్కు ద్వారా ఎన్నికల్లో గెల్చిన పార్టీ అధికారంలోకి రావడం అనేది ప్రజాస్వామ్యయుతంగా కనిపిస్తుంది. పౌరులెవరైనా, వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులతో నిమిత్తం లేకుండా ఎన్నికల్లో పోటీ చేయవచ్చు, అందరికీ సమాన హక్కులు ఉంటాయని, ఎవరైనా రాజకీయ పార్టీలను ఏర్పాటు చేసుకోవచ్చునని చెప్తూ ఈ ఎన్నికల విధానాన్ని సమర్ధిస్తారు. ఐతే, ధన ప్రభావం విపరీతంగా పెరిగి సామాన్యులెవరూ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధం కాలేని పరిస్థితి నేడు. అందుచేత ఎన్నికల విధానం నేటి పరిస్థితుల్లో అందరికీ సమాన అవకాశాలు గ్యారంటీ చేయలేకపోతోంది. ఐనప్పటికీ పైకి చూసినప్పుడు ఎన్నికల ప్రజాతంత్రం చాలా బాగా నడుస్తోందని సామ్రాజ్యవాదులు చెప్పుకోవచ్చు. ఆ ఎన్నికల్లో ప్రజలను నిజంగా కలవరపరిచే సమస్యలేవీ చర్చకే రావు. అదే విధంగా పశ్చిమాఫ్రికా దేశాలలో ప్రజలందరూ తమ దేశాల నుండి ఫ్రెంచి సైన్యాలు ఖాళీ చేయాలని కోరుతున్నా, అక్కడ ఎన్నికైన ప్రభుత్వాలు మాత్రం ఆ ఎంపిక చర్చకే రానివ్వడం లేదు.అయితే, దీనికి వెంటనే మూడు దేశాలు- బుకినా ఫాసో, మాలి-ఫ్రెంచి సైన్యాలు తమను ఖాళీ చేయడానికి ఎంపిక చేయబడ్డాయి. అక్కడ ఇప్పుడు నడుస్తున్నవి సైనిక ప్రభుత్వాలు. అక్కడ ఎన్నికల ద్వారా అధికారం తొత్తు ప్రభుత్వాలను కూలదోసి ఈ దేశాల్లో సైన్యం అధికారం



చేపట్టింది. ఇక ఇస్లామిక్' ఉగ్రవాదం ప్రమాదాన్ని నిలబెట్టే విషయంలో మాలి 'వేగర్' అనే రష్యన్ సాయుధ బలగాల సహాయాన్ని తీసుకుంటోంది. ఇప్పుడు ఆ వేగర్ బలగాలు రష్యన్ ప్రభుత్వ సైన్యంలో విలీనం అయాయి. జులై 2024లో ఈ మూడు దేశాలు కలిసి "సాహెల్ దేశాల కూటమి"గా ఏర్పడ్డాయి. విశాల ఆఫ్రికా ఐక్యతకు, సామ్రాజ్యవాద వ్యతిరేకతకు ఈ కూటమి కట్టుబడి వుంది. ఇప్పుడు బుర్కినా ఫాసో మరో అడుగు ముందుకేసి తన దేశంలో బంగారపు గనులను జాతీయం చేసింది. ఇంత వరకూ ఆ గనులు ఎండెవర్ మైనింగ్ కంపెనీ అనే బ్రిటిష్ బహుళజాతి కాంట్రాక్ట్ ఆధీనంలో ఉండేవి. బుర్కినా ఫాసో ప్రపంచంలో అత్యధికంగా బంగారం నిల్వలు కలిగి ఉన్న దేశాలలో 13వ స్థానంలో ఉంది. సాలీనా ఆ దేశం నుండి ఉత్పత్తి అయ్యే బంగారం 100 టన్నులకు పైబడి వుంటుంది. దాని విలువ 600 కోట్ల డాలర్లకు పైబడి ఉంటుంది. కానీ అందులో అధిక మైనింగ్ కంపెనీలు కాజేస్తున్నాయి. అందుచేత ఇంత బంగారపు నిల్వలు ఉండి కూడా బుర్కినా ఫాసో స్థూల జాతీయోత్పత్తి కేవలం 1937 కోట్ల డాలర్లు మాత్రమే ఉన్నాయి. ఇబ్రహీం ట్రావోర్ నాయకత్వంలోని ప్రస్తుత ప్రభుత్వం బంగారు గనుల జాతీయం చేయడంతో ముడి పదార్థాలను శుద్ధి చేసే కర్మాగారాన్ని కూడా అక్కడ నెలకొల్పుతోంది. ఆ దేశంలో ఉత్పత్తి అయ్యే బంగారం విలువలో కేవలం 200 కోట్ల డాలర్లు పొందగలిగితే, ఆ మొత్తంతో ఆ దేశపు ప్రజల వైద్య, విద్యా, కనీస అవసరాలు తీర్చగల శక్తి ఆ ప్రభుత్వానికి వస్తుంది.ఏ దేశానికైనా ఖనిజ వనరులు పునరుత్పత్తికి అవకాశం లేని విలువైన సంపదగా ఉంటాయి. తద్వారా వాటిని వెలికితీయడం ద్వారా ఆ దేశం అత్యధిక ప్రయోజనాలు పొందగలిగేలా ప్రభుత్వ విధానం ఉండాలి. అలా కాకుండా, తక్షణ ప్రయోజనాలను ఆశించి ఖనిజ సంపద మీద పెత్తన బహుళజాతి సంస్థలకు అప్పజెప్తే ఆ దేశం శాశ్వతంగా నష్టపోతుంది. మన పొరుగునే ఉన్న మయన్మార్ విషయంలో జరిగిందిదే. ఆ దేశంలో ఉన్న ముడిచమురు నిల్వలను బహుళజాతి కంపెనీలకు అప్పజెప్పడం వలన మొదట్లో కొంత ఆదాయం ఆ దేశానికి లభించింది. దాంతో ఒక తాత్కాలిక ఊపు అక్కడి ఆర్థిక వ్యవస్థకు వచ్చింది. లాభాల్లో అత్యధిక భాగం బహుళజాతి కంపెనీలు కాజేశాయి. అక్కడ చమురు నిల్వలు పూర్తిగా తరిగిపోయాక ఆ బహుళజాతి కంపెనీలు మూట ముల్లే సర్దుకుని వెనక్కి పోయాయి. మయన్మార్ ఇప్పుడు ఐరాస మాటల్లో చెప్పాలంటే అత్యంత హీనమైన వృద్ధి సాధించిన దేశాలలో ఒకటిగా ఉంది.ఏ దేశానికైనా తన ఖనిజ సంపదపై అధికారం పూర్తి ఉండాలన్న సూత్రాన్ని బుర్కినా ఫాసో బాగా అర్థం చేసుకుంది. ఐతే ఈ విషయంలో పశ్చిమాఫ్రికా దేశాలను సామ్రాజ్యవాదులు అంత తేలికగా విడిచి పెడతారని అనుకోలేం. మూడవ ప్రపంచ దేశాల వనరుల మీద తమ ఆధిపత్యాన్ని ఎలాగైనా నిలుపుకోవడం కోసం సామ్రాజ్యవాదులు ఎంతవరకైనా పోగలరని గతానుభవాలు సూచిస్తున్నాయి. ఇరాన్‌లో మొస్సాద్ ప్రభుత్వాన్ని కూలగొట్టిన నాటి నుండీ అనుభవాలు మన ముందున్నాయి. సామ్రాజ్యవాదులు ఎంతకు తెగించడానికి సిద్ధపడినప్పటికీ, ఇప్పటికీ చాలా మూడవ ప్రపంచ దేశాలలోని సహజ వనరుల మీద సామ్రాజ్యవాదులు పట్టు ఇంతవరకూ సాధించలేకపోయారు. అందుచేతనే సామ్రాజ్యవాదులు మూడవ ప్రపంచ దేశాలను నయా ఉదారవాద ఛత్రం లోకి తెచ్చి ఉచ్చు బిగిన శరతుల పేరుతో రంగాన్ని తిరిగి బహుళజాతి గుత్త సంస్థల పరం చేయడానికి, వాటికే ఈ దేశాల సహజ సంపద, ఖనిజ సంపదను ధారాదత్తం చేసేలా ఒత్తిడి చేయడానికి పూనుకున్నారు. సామ్రాజ్యవాదుల పన్నాగం ఏమిటో పశ్చిమాఫ్రికా దేశాల ప్రభుత్వాలు, ప్రజలు గుర్తిస్తున్నారు. ఇది చాలా ప్రాధాన్యత గల పరిణామం. తమ వనరుల మీద, తమ సహజ సంపద మీద తమకే పూర్తి ఆధిపత్యం ఉండాలని వారు పట్టుదలగా ఉన్నారు.భారతదేశంలో రాజకీయ స్వాతంత్ర్యం సాధించిన తర్వాత ఆర్థికంగా స్వంత కాళ్ళ మీద నిలబడడానికి చేసిన పోరాటం చాలా ప్రాధాన్యత కలిగినటువంటిది. ఆ రోజుల్లో సోవియట్ యూనియన్ అందించిన తోడ్పాటు చాలా కీలకమైనది. మనం మన సహజ వనరులపై తిరిగి అధికారం సాధించుకున్నాక ఇప్పుడు నయా ఉదారవాద చట్రంలో ఇరుక్కుని గతంలో సాధించిన సార్వభౌమాధికారాన్ని కోల్పోతున్నాం. సామ్రాజ్యవాదుల ముందు దాసోహం అంటున్నాం.

# చట్టసభల్లో వైసీపీ బలమెంత.. ఇప్పటికీ జగన్‌దే పైచేయా?




విజయవాడ:నిన్న మొన్నటి వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో వెలుగు వెలిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం గడ్డు పరిస్థితి ఎదుర్కొంటోంది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వం పడిపోగానే ఆ పార్టీ పరిస్థితి దిగజారిపోయింది. అయితే వైసీపీ అధికారంలో ఉండగా అసెంబ్లీలో, మండలిలో, ఇటు లోక్ సభ, రాజ్యసభలో కావాల్సినంత బలం ఉండేది. వాటితో ఎవరిపై ఆధారపడకుండానే సొంతంగానే చట్టాలు చేసుకునే వెసులుబాటు ఉండేది.ఒకవైపు రాష్ట్రంలో శాసనసభ రూపొందించే చట్టాల్లో ఆ పార్టీదే ముఖ్యపాత్ర ఉండేది. మరోవైపు పార్లమెంటులోనూ వైసీపీది చెప్పుకునే స్థాయి పాత్రే. కానీ ఇప్పుడు పరిస్థితి అంతా తారుమారైంది. వైఎస్ జగన్ పార్టీ ప్రాధాన్యం లేకుండానే కేంద్ర రాష్ట్ర చట్టసభల్లో బిల్లులు పాస్ కానున్నాయి. ప్రస్తుతం ఏపీ అసెంబ్లీలో వైసీపీకి 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇక శాసనమండలిలో మొత్తం 58 సీట్లకుగాను 8 మంది నామినేటెడ్ సభ్యులతో కలిపి జగన్ పార్టీకి 38 మంది ఎమ్మెల్సీలున్నారు. ఇందులోనే టీడీపీకి 8 మంది, నలుగురు ఇండిపెండెంట్లు, పీడీఎఫ్ నుంచి ఇద్దరు సభ్యులుండగా మరో ఆరు సీట్లు ఖాళీగా ఉన్నాయి. కాగా జనసేన ఇంకా ఖాతా తెరవలేదు.టీడీపీ, జనసేన, బీజేపీల కూటమి 175 స్థానాలకు గానూ ఏకంగా 164 స్థానాలను కైవసం చేసుకుంది. తెలుగుదేశం - 135 సీట్లు,జనసేన - 21 స్థానాలు,బీజేపీ - 8.ఇక అసెంబ్లీలో సూపర్ విక్టరీ కొట్టిన కూటమి, రాష్ట్రంలోని రాజ్యసభ స్థానాలన్నీ ఆ కూటమి దక్కించుకునే అవకాశాలున్నాయి. మరోవైపు 2024 లోక్ సభ ఎన్నికల్లోనూ కూటమి పార్టీ జయభేరి మోగించింది. టీడీపీ 16, బీజేపీ 3, జనసేన 2 సీట్లు కలిపి మొత్తంగా 21 సీట్లు గెలుచుకున్నాయి. ఇక జనసేన పార్టీ ప్రారంభిన పదేళ్ల తర్వాత మొట్టమొదటిసారిగా ఆ పార్టీ రాజ్యసభలోనూ అడుగుపెట్టనుంది. ఇప్పటికే లోక్ సభలోనూ జనసేనాని ప్రవేశించింది. వైసీపీ తాజా బలాబలాలు ఇవే :అసెంబ్లీ - 11,మండలి - 38,లోక్ సభ - 4,రాజ్యసభ - 8,కేంద్ర రాష్ట్రాల చట్టసభల్లో ప్రస్తుతానికి వైసీపీకి ఉన్న సీట్లు, స్థానాలు చాలా తక్కువ. వీటితో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక్క శాసనమండలిలో మినహా మరెక్కడా ప్రభావం చూపించలేని దయనీయ పరిస్థితిలో ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇటు రాష్ట్రంలోనూ ప్రతిపక్ష హోదా దక్కించుకోలేకపోయింది.రాష్ట్రంలో ఎప్పుడైనా అధికార పార్టీది లేదా కూటమిదే హవా నడుస్తుంటుంది. ఈ లెక్కన ఏపీ శాసనమండలిలో అధిక బలం కలిగిన వైసీపీని ప్రస్తుత అధికార కూటమి త్వరలోనే బీట్ కొట్టే అవకాశాలున్నాయట. ఇప్పటికే అసెంబ్లీలో భారీ మెజారిటీ సాధించిన కూటమి, వాటితో మండలిలోనూ తమ స్థానాలను మెరుగుపర్చునే దిశలో పయనిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఏది ఏమైనా ఒకప్పుడు ఏపీ రాజకీయాలను శాసించిన వైసీపీ, ఇప్పుడు అన్ని స్థాయిల చట్టసభల్లో తమ ప్రాభవాన్ని కోల్పోవడం గమనార్హం.

# మూసీ పేదలకు అండగా ఉంటాం

హైదరాబాద్, మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసించే పేదలు ఎవరూ తమ ఇళ్లు కోల్పోతారని అధైర్యపడొద్దని, తాము అండగా ఉంటామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ భరోసా కల్పించారు. మంగళవారం గోల్నాక డివిజన్‌లోని మూసీ పరివాహక ప్రాంతాల్లో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ప్రజాప్రతినిధులు పర్యటిస్తున్నారని, ప్రజలు వారికి తమ బాధలు చెప్పాలని సూచించారు. సోమవారం గోల్నాక డివిజన్‌లోని అంబేద్కర్‌నగర్, న్యూకమలానగర్ మూసీ పరివాహక ప్రాంతాలలో ఆయన పర్యటించారు. తమ ప్రాంతానికి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానికులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. తమ ఇళ్లను కూలుస్తామని చెబుతున్నారని, దీంతో ఆందోళన చెందుతున్నామని చెప్పారు. హైడ్రా అధికారులు ఎప్పుడు వస్తారో అనే భయంతో నిద్రలేకుండా గడుపుతున్నామని మహిళలు, వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి పనిచేసి పైసాపైసా కూడబెట్టి, అప్ప చేసి స్థలాలను కొని ఇళ్లు కట్టుకుంటే.. ఇప్పుడు మూసీ సుందరీకరణ పేరుతో కూల్చివేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమని బాధితులు ప్రశ్నించారు. తమ ఇళ్లను కూలిస్తే సహించేది లేదని, అధికారులను ఎదిరిస్తామని తేల్చిచెప్పారు. బీఆర్‌ఎస్ పేదల పక్షాన పోరాడుతుందని, ఎవరూ అధైర్యపడొద్దని ఎమ్మెల్యే కాలేరు వారికి సూచించారు. అన్ని ప్రాంతాలలో పార్టీ అగ్రనేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, నాయకులు పర్యటించి వారికి బాధితులకు అండగా ఉంటారన్నారు. అందులో భాగంగా మంగళవారం కేటీఆర్, ప్రజాప్రతినిధులు, నాయకులు డివిజన్‌లోని మూసీ పరివాహక ప్రాంతాలైన తులసీరాంనగర్(లంక), కమలానగర్, అంబేద్కర్‌నగర్ తదితర బస్తీలలో పర్యటిస్తారని చెప్పారు. ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కేటీఆర్‌కు బాధలు విన్నవించుకోవాలని సూచించారు.

# శాసనమండలి చీఫ్‌విప్‌గా మహేందర్ రెడ్డి

వికారాబాద్, పార్లమెంటు ఎన్నికలకు ముందుగానే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డికి శాసనమండలి చీఫ్ విప్‌గా బాధ్యతలు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచి మహేందర్‌రెడ్డి విప్‌గా బాధ్యతలు చేపట్టలేదు. అయితే బుధవారం పితృపక్షం అమావాస్య ముగియనుండడంతో ఈనెల 4న విప్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి, శాసన మండలి స్పీకర్‌కు సమాచారం ఇవ్వడంతో మహేందర్ రెడ్డికి పైలెట్, ఎస్కార్ట్ వాహనాలను కేటాయించారు. వీటితో పాటు 8మంది ఎస్కార్ట్ సిబ్బందిని కూడా కేటాయించారు. కేటాయించిన వాహనాలు పాతవిగా ఉండడంతో వాటి స్థానంలో కొత్త వాటిని కేటాయించాలని ఎమ్మెల్సీ కార్యాలయం నుంచి ప్రభుత్వానికి లేఖను కూడా పంపారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత మహేందర్‌రెడ్డిని ప్రోటోకాల్ పరిధిలోకి తీసుకు వచ్చి రంగారెడ్డి లేదా వికారాబాద్ జిల్లా బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. ఇటీవల తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం రోజు మహేందర్‌రెడ్డికి మేడ్చల్ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించి అక్కడ జాతీయ జెండాను ఎగురవేసే అవకాశం కల్పించింది.

# నిపుణలేమంటున్నారు?

అమరావతి,ఏపీలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. తిరుమల లడ్డూ వ్యవహారంపై న్యాయస్థానం చేసిన కామెంట్స్‌తో అధికార- విపక్షం మధ్య రాజకీయ వాతావరణం తారాస్థాయికి చేరింది. బీజేపీ నేత సుబ్రహ్మణ్యస్వామి తరపు న్యాయవాది చేసిన ఆర్గ్యుమెంట్‌పై సుప్రీంకోర్టు పలు ప్రశ్నలు లేవనెత్తింది. లడ్డూ వ్యవహారం ముగిసిపోలేదని, వైసీపీ కష్టాలు ఉన్నాయని అంటున్నారు రాజకీయ నిపుణులు. కేవలం సీఎం చేసిన కామెంట్స్‌పై న్యాయస్థానం మాట్లాడినట్టు చెబుతున్నారు.తిరుమల లడ్డూ వివాదంపై పిటిషన్ లేవనెత్తిన అంశాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంపై గతరాత్రి టీవీ ఛానెళ్లలో డిబేట్లు పెట్టారు. ఇందులో రాజకీయ నేతలు, విశ్లేషకులు, న్యాయ నిపుణులు సైతం పాల్గొన్నారు. ఎవరి అభిప్రాయాలను వారు ప్రస్తావించారు. లడ్డూ వ్యవహారంపై వైసీపీ నేతలకు టెన్షన్ ఇంకా వుందని కంక్లూజన్‌లో చెప్పుకొచ్చారు.వైసిపి అధికార గెజిట్ తాటికాయంత అక్షరాలతో హెడ్ లైన్ బ్యానర్ ఐటమ్ రాసుకొచ్చింది. 'ఎలాంటి ఆధారాల్లేవు' అంటూ పేర్కొంది. సిట్ విచారణ ఆపమని న్యాయస్థానం ఎక్కడా ప్రస్తావించలేదు. సీఎం చేసిన కామెంట్స్‌తో సిట్ ప్రభావితం అవుతుందనేది అసలు పాయింట్.తమ విశ్వాసాలకు ముడిపడిన అంశం కావడంతో సిట్ విచారణ కాకపోయినా, సీబీఐ లేదంటే జ్యుడీషియల్ విచారణ అయినా జరిపించే అవకాశం ఉందని అన్నారు కొందరు న్యాయ నిపుణులు. ఈ వ్యవహారంపై వైసీపీ అధినేత జగన్.. ప్రధానికి రాసిన లేఖలో సీబీఐ, జ్యుడీషియల్ విచారణ చేయించాలని ఎక్కడా ప్రస్తావించలేదు.దర్యాప్తుకు వైసీపీ నేతలు భయపడుతున్నట్లేనని కొందరి వాదన. ఎందుకంటే కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలు ఉండడంతో సీబీఐ విచారణకు అంగీకరించరని అంటున్నారు. లేదంటే జ్యుడీషియల్ విచారణకు వెళ్లే అవకాశముందన్నది రాజకీయ విశ్లేషకుల వాదన.జూన్‌లో టీటీడీకి కొత్త ఈవో వచ్చారు. అక్కడి సిబ్బంది ఫిర్యాదు మేరకు కొత్తగా వచ్చిన ఈవో విజిలెన్స్ విచారణ చేపట్టారు. లడ్డూ విషయంలో అనుమానాలు లేవనెత్తింది. దీంతో నెయ్యిని ల్యాబ్‌కు తరలించి పరీక్షలు నిర్వహించింది. అందులో వచ్చిన రిపోర్టుపై సీఎం నోరు విప్పారు. ఆ తర్వాత ప్రత్యేకంగా సిట్ విచారణకు ఆదేశించింది.

లడ్డూపై కెమికల్ ఇంజనీర్లు ఏమంటున్నారు?

తిరుమల నెయ్యిలో కల్తీ జరిగింది నిజమని అంటున్నారు కెమికల్ ఇంజనీర్ల నిపుణులు. వెన్న నుంచి తీసిన నెయ్యిలో బ్యాట్రిక్ యాసిడ్ ఉంటుందని అంటున్నారు. ఎన్‌డీబీబీ రిపోర్టులో నెయ్యిలో బ్యూట్రిక్ యాసిడ్ లేదని తేల్చింది.వెన్న నుంచి నెయ్యి తీయలేదని ఇక్కడ అర్థమైంది. లారిక్ యాసిడ్ 12 శాతం కనిపించింది. ఈ తరహా యాసిడ్ కొబ్బరి నూనెలో ఉంటుంది. కొబ్బరి.. జంతువులకు పెట్టినా అది కేవలం నాలుగైదు శాతం మాత్రమే వస్తుందని అంటున్నారు. లారిక్ యాసిడ్ మార్కెట్లో తక్కువ రేటు వస్తుందని అంటున్నారు.రిపోర్టులో కోకోనట్ లేదా పామ్ కెర్నిల్ కలిసి ఉంటుందని ప్రస్తావించింది. బ్యూట్రిక్ యాసిడ్ లేకపోవడంతో కల్తీ జరిగిందన్నది కెమికల్ నిపుణుల మాట. మామూలుగా డెయిరీల్లో పచ్చి పాల నుంచి తీసే ఆవు నెయ్యిలో పాల్మిటిక్ యాసిడ్ 22-25% మాత్రమే ఉంటుంది. రిపోర్ట్‌లో 40% ఉందని తేలింది. ఇక్కడ కూడా కల్తీ జరిగిందని అంటున్నారు.పాల్మిటిక్ యాసిడ్ 40% రావాలంటే పాం ఆయిల్ లేదా జంతువుల కొవ్వు కలిపితే వస్తుందని రిపోర్టు చెబుతోంది. పాల్మిటిక్ యాసిడ్ 40% రావటానికి ఏఆర్ డెయిరీ ఏమి వాడిందనేది సిట్ అధికారులు తేల్చితే ఈ విషయం తేలిపోతుంది.పాం ఆయిల్ రేటు.. పంది కొవ్వు కంటే ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. పాల్మిటిక్ యాసిడ్ కోసం పాం ఆయిల్ వాడారా ?


# స్వదేశీ ఉద్యమం కోసం పరితపించిన గాంధీ

న్యూఢిల్లీ, స్వదేశీ ఉద్యమం ద్వారా మాత్రమే భారత్ ఒక బలమైన, స్వయంసమృద్ధ దేశంగా రూపొందగలదని ఆయన ఆనాడే ప్రవచించారు. ఈ నేపథ్యంలో నేడు భారత్ స్వదేశీ ఉద్యమ బాటలోనే ముందడుగు వేస్తోంది. దీంతో చిన్న పరిశ్రమల వికాసానికి ఒక అవకాశం లభించింది. ఫలితంగా మారుమూల ప్రాంతాల్లో గ్రామీణులు కూడా ఆర్థికంగా స్వావలంబన సాధించడానికి వీలు కలిగింది. స్వదేశీ విధానంతోనే దేశం స్వయంసమృద్ధం కావాలనే గాంధీజీ ఆకాంక్షకు అనుగుణంగా చాలాకాలం తర్వాత మనం వేసిన అడుగులు సత్ఫలితాలనిస్తున్నాయి. నేడు ప్రజల్లోనూ స్వదేశీపై అవగాహన పెరుగు తుండటం ఎంతో హర్షణీయం. మన గ్రామాలన్నీ పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉండాలి. ఈ బృహత్ కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం 'పరిశుభ్ర భారతం' (స్వచ్ఛ భారత్) వంటి బృహత్ కార్యక్రమాన్ని చేపట్టింది. దీనివల్ల గ్రామాలు, నగరాలు శుభ్రంగా తయారవుతున్నాయి. గ్రామీణ సంస్కరణల్లో పరిశుభ్రతకు స్థానం లేకపోతే మన గ్రామాలు చెత్తబుట్టల్లా మిగిలిపోతాయని గాంధీ చెప్పేవారు. గ్రామీణ పరిశుభ్రత ప్రజాజీవనంలో అవిభాజ్యం. ఇది అవసరమేగానీ, ఈ లక్ష్యాన్ని సాధించడం కష్టం. ఇందుకోసం మనం కఠోరంగా శ్రమించడమే గాక అపరిశుభ్రత నడుమ జీవించే మన చిరకాల అలవాటును త్యజించి తీరాలి. ఇక పల్లెల తరహాలోనే పట్టణాల పరిశుభ్రత గురించి కూడా గాంధీజీ ఆలోచించేవారు. ఈ విషయంలో నగరాల పరిశుభ్రతకు పవిత్రతను ఆపాదించే పాశ్చాత్య దేశాల నుంచి మనం నేర్చుకోవచ్చునని, ఆయన చెప్పేవారు. ఈ విధానాన్ని మనమింకా అలవరచుకోవాల్సి ఉంది. గాంధీజీ ప్రబోధాలు అజరామరం. క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరీక్షించి నిర్ధారించుకున్న తర్వాతే జాతిపిత వాటిని బోధించడం ఇందుకు కారణం. స్థల,కాలాలతో నిమిత్తం లేకుండా ఆయన ప్రబోధాలు నిత్యం అనుసరణీయాలు. ఆ మేరకు గాంధీమార్గం అత్యుత్తమం.. అత్యంత శాశ్వతమని ప్రపంచం గ్రహిస్తోంది. యుద్ధాలు జరుగుతున్నకాలం. బాంబులతో జనాలను లేకుండా చేస్తున్న రోజులు. బాంబు దాడులతో దేశాలన్నీ అతలాకుతలం అవుతున్నాయి. ఈ క్రమంలో జాతిపిత మహాత్మా గాంధీ ప్రబోధాల ప్రభావశీలత ఎంతటిదో నేడు ప్రపంచమంతటా రుజువైంది. సముద్రమంతటి విశాలమైన ఆయన ఆలోచనా దృక్పథం సాయంతో విశ్వ జనావళి తమ సమస్యల చిక్కుముడులను విప్పు కుంటోంది. ఆయుధ పోటీ నడుమ చిక్కుకుపోయిన ప్రపంచం ఈనాడు గాంధీ సిద్ధాంతంపై గాఢమైన విశ్వాసం ప్రదర్శిస్తోంది. యుద్ధాలు ఏ సమస్యనూ పరిష్కరించజాలవని ప్రజలు అర్థం చేసుకోక తప్పని పరిస్థితి నేడు ఏర్పడింది. ప్రపంచంలో హింసాత్మక విప్లవాలు ఏ మార్గాన్నీ చూపలేకపోయాయి. అనివార్యంగా అనుసరించదగిన అత్యుత్తమ మార్గం సత్యాగ్రహం, అహింసేనని కాలమే స్పష్టంగా నిరూపించింది. తదనుగుణంగా భిన్నాభిప్రాయాలను, నిరసనను వ్యక్తం చేయడానికి ప్రత్యామ్నాయ, మానవీయ మార్గం ఒకటి ఉందని విశ్వ మానవాళి, వ్యవస్థలు లేదా దేశాలు విశ్వసిస్తుండ టం తిరుగులేని వాస్తవం. గాంధీజీ ఆలోచనలోని ఔచిత్యం కాలంతోపాటు ముందుకు సాగుతోంది. ప్రస్తుతకాలంలో పర్యావరణ పరిరక్షణ అనేది అంతర్జాతీయ సమాజం ఎదుర్కొంటున్న అత్యంత ప్రాధాన్య సమస్యగా పరిణమించింది. పర్యావరణ పరిస్థితులు దిగజారటంపై ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో మేధావులు, ఉద్యమకారులు ఆందోళనలు చేస్తున్నారు. అయితే, పర్యావరణం గురించి జాతిపిత మహాత్మాగాంధీ తనదైన సిద్ధాంతాన్ని ఏనాడో ఆవిష్కరించారు. పర్యావరణం అనే మాట బాపూజీ కాలంలో వాడుకలో లేనప్పటికీ ఆయన దార్శనికత ఎంతో ముందుచూపుతో ఉండేది. అందుకే ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న పరిస్థితులను అప్పట్లోనే అంచనా వేయగలిగిన ఆయన ఎంతగానో ఆందోళన వెలిబుచ్చారు. 'ప్రతి ఒక్కరి అవసరాన్నీ తీర్చగలిగినంత ప్రకృతి వనరులు ఈ భూమ్మీద ఉన్నాయి... అంతేగానీ దురాశను తీర్చగలిగినంతగా కాదు' అని గాంధీజీ విశ్వసించారు. 'స్వాస్థ్యకీ కుంజీ' అనే వ్యాసంలో పరిశుభ్రమైన గాలి గురించి ఆయన తన అభిప్రాయాలను వెల్లడించారు. ప్రతి జీవికీ గాలి, నీరు, ఆహారం మూడూ ప్రాణాధారమే అయినా, వాటిలో పరిశుభ్రమైన గాలి అత్యంత ప్రధానమైనదని నొక్కిచెప్పారు. నూలు వడికి చేనేత వస్త్రాలను ధరించాల్సిందిగా భారతీయులందరికీ ప్రబోధించారు. స్వదేశీ భావనను ప్రోత్సహించడం మాత్రమేగాక సాధారణ వ్యర్థాలతోపాటు జౌళి మిల్లుల నుంచి వెలువడే వ్యర్థాలను తగ్గించాలన్నది ఆయన ప్రబోధంలోని అంతరార్థం. గ్రామీణాభివృద్ధి విషయంలో కూడా ఆయన చూపించిన మార్గం ఇప్పటికి అనుసరణీయం. గ్రామాల సముద్ధరణ గురించి 1946లో 'హరిజన సేవక్' పత్రికలో రాసిన వ్యాసంలో–, 'గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి కళలు, హస్తకళా ప్రావీణ్య ఉండాలంటే.. వారి ఉత్పత్తులకు ఆయా గ్రామాల వెలుపల కూడా జనాదరణ ఉండాలి' అని వివరించారు. ఒకవైపు స్వాతంత్ర్యం కోసం అహింసాయుత పోరాటం కొనసాగిస్తూనే... మరోవైపు అసంఘటితంగా ఉన్న భారతీయ సమాజ నిర్మాణాన్ని సంఘటితం చేయడం కోసం వినూత్న కార్యక్రమాలకు రూపుదిద్దేవారు. మెరుగైన సమాజ నిర్మాణంలో విద్య ప్రధాన పాత్ర పోషించగలదని గాంధీజీ విశ్వసించారు. అంతేకాకుండా 1917లో చంపారన్ సత్యాగ్రహం సందర్భంగా 'బర్హర్వా లఖన్‌సేన్'లో తొలి ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేశారు. విద్యకు గల ప్రాముఖ్యాన్ని వివరిస్తూ 1937 మే 8వ తేదీన 'హరిజన్'లో ఒక వ్యాసం రాశారు. 'మానవుడంటే నిండు మేధస్సు గానీ, –స్థూలశరీరం గానీ కాదు. హృదయం లేదా ఆత్మ కాదు. ఓ సంపూర్ణ మానవ సృష్టి జరగాలంటే వీటన్నిటితో కూడిన సముచిత, సుస్థిర సమ్మేళనం అవసరం. విద్యలోని అసలైన ఉద్దేశం ఇదే' అని విశదీకరించారు.

## ప్రమాదం లేదని తెలిపిన వైద్యులు

ముంబై,బాలీవుడ్ నటుడు, శివసేన నాయకుడు గోవిందా ప్రస్తుతం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ప్రమాదవశాత్తు సొంత తుపాకీ పేలడం వల్ల గాయపడ్డారు. గోవింద దగ్గర లైసెన్స్ రివాల్వర్ ఉంది. తెల్లవారుఝామున 5 గంటల సమయంలో రివాల్వర్‌ను శుభ్రం చేస్తుండగా అది మిస్‌ఫైర్ అయ్యిందని తెలుస్తోంది. కాలికి తీవ్రంగా గాయమైంది. అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది గోవిందాను ఆసుపత్రికి తరలించారు. ప్రమాదవశాత్తూ ఇంట్లో గన్ మిస్‌ఫైర్ కావడంతో కాలులోకి బుల్లెట్ దూసుకెళ్లింది. దీంతో ఆయన కాలుకు తీవ్ర గాయమైంది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. మంగళవారం ఉదయం ఆయన ఇంటి నుంచి కోల్‌కతాకు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. లైసెన్స్‌డ్ రివాల్వర్‌ను తీసుకెళ్తుండగా అది చేయి నుంచి జారి కిందపడింది. దీంతో తుపాకీ పేలి కాలిలోకి బుల్లెట్ దూసుకెళ్లింది. వెంటనే వైద్యులు చికిత్స అందించి బు÷–లలెట్‌ను తొలగించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యంగానే ఉన్నారని, కొన్ని రోజులు ఆసుపత్రిలో ఉంటారని గోవిందా మేనేజర్ తెలిపారు. 1963లో పుట్టిన గోవిందా ప్రముఖ సీరియల్ 'మహాభారత్'లో అభిమన్యు పాత్ర కోసం మొదటిసారి ఆడిషన్ ఇచ్చారు. ఆ తర్వాత ఖుష్బూ సరసన 'తాన్ బదన్' సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చారు. అది విజయం సాధించడంతో వరుస అవకాశాలు అందుకున్నారు.

# నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడ్డ గాంధీ



న్యూఢిల్లీ,గాంధీ చూపిన అహింసా మార్గంపై ప్రపంచ దేశాల్లో అనేక పరిశోధనలు సాగుతున్నాయి. ఆయన మార్గంలో పయనించేందుకు అనేకమంది ప్రయత్నిస్తున్నారు. అహింసా యుతంగగా ఆయన చేసిన పోరాటం నేటికీ అనుసరణీయంగా మారింది. గాంధీ వచ్చిన తరవాతనే స్వతంత్ర ఉద్యమం 1920ల తర్వాతనే బలంగా ప్రారంభం అయింది. చాలా ప్రభావవంతంగా గాంధీజీ దూసుకొచ్చారు. ఏయే అంశాలను తీసుకుంటే ప్రజలు కదులుతారు. ప్రజలను ఎట్లా ఉద్యమంలోకి రప్పించాలి. దక్షిణాఫ్రికా నుంచి వెనక్కు వచ్చిన గాంధీ, ఆ వెంటనే భారత జాతీయోద్యమంలో ప్రవేశించారు. తాను అభిమానించే గోఖలే స్థానాన్ని భర్తీ చేయాలనుకున్నారు. కొల్లాయి కట్టిన గాంధీని చూస్తే ఇవాళ నిర్లిప్తంగా అనిపించవచ్చును కానీ, అది ఆయన తన రాజకీయ లక్ష్యసాధనకు ఎంచుకుని ధరించిన ఆహార్యం. ఆయన తనను తాను ప్రజల ముందు నిలబెట్టుకోవడానికి తనకంటూ ప్రత్యేకతను సాధించారు. బలహీనుడి లాగా, బాధితుడిలాగా, ఒక గ్రామీణ భారతీయుడి రూపురేఖలకు దగ్గరగా ఉండాలనుకున్నాడు. ఇలా చెప్పిన సిద్ధాంతాలను ఆచరిస్తూ అందరినీ కలుపుకుని ముందుకు తీసుకుని పోవడం ద్వారా బలమైన బ్రిటిషర్ల నుంచి దేశ దాస్య శృంఖలాలను తెంచగలిగారు. ఆయన ఏదైతే చెప్పారో..దానినే అనుసరించారు. తిలక్, చంపారన్, రౌలట్ చట్టం, సహాయనిరాకరణ, ఖిలాఫత్ ఉద్యమం ఈ వరుస సందర్భాలతో తనను తాను నిలబెట్టుకున్నాడు. అహింసను ఊతకర్రగా చేసుకుని విదేశీ వస్తు బహిష్కరణ, స్వదేశీ వస్తు వినియోగం, అస్పృశ్యతా నివారణ వంటి కార్యక్రమాలను ప్రతిపాదించి, దేశవ్యాప్తంగా జాతీయోద్యమానికి విస్తృతమైన పునాదిని నిర్మించారు. జాతీయో ద్యమాన్ని ఏకోన్ముఖంగా తీసుకుని పోవడానికి ఆయన అనుస రించిన అనేక పద్ధతుల్లో తన ఆహార్యం కూడా ఒకటి. అలాంటి వారినే తన వెంట ఉంచుకున్నారు. వారిని మాత్రమే ప్రోత్సహించారు. అందుకే భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ లాంటి విప్లవభావాలున్న వారు ఆయనను అనుసరించలేక పోయారు. బ్రిటిషర్ల దాష్టీకాన్ని ఎండగడుతూ వారికి వ్యతిరేకంగా భారత జాతీయోద్యమం 1857లో ఉవ్వెత్తున ఎగిసినా దానికి ఓ ఉద్యమ పంథా లేదనే చెప్పాలి. అక్కడక్కడా వచ్చిన నిరసనలు బ్రిటిషర్లపై ఉద్యమించడానికి ఊతమయ్యాయి. అయితే గాంధీ ప్రవేశం తరవాతనే ఉద్యమం ఓ పద్దతిలో ముందుకు సాగిందనే చెప్పాలి. ఆనాటి ప్రథమ స్వాతంత్ర్య పోరాటం లేదా తిరుగుబాటు దీర్ఘకాలం పాటు, బహుముఖంగా సాగింది. ఏ ఒక్కరి నాయకత్వ ంలో ఆది సాగలేదు. అనేకమంది తిరుగుబాటుదారులు తమకుతాముగా ముందు నిలబడి బ్రిటిషర్లను ఎదుర్కొనే ప్రయత్నం చేశారు. అందుకే ఆనాటి పోరాటం లేదా జాతీయో ద్యమం పతాకస్థాయికి చేరలేదు. భగత్‌సింగ్ వంటి యోధుల ఉరిశిక్షల విషయంలో కానీ, దండి సత్యాగ్రహం సందర్భంగా చౌరాచౌరీలో ప్రజాగ్రహం విషయంలో కానీ గాంధీ తన మూల సిద్ధాంతాన్ని వదులుకోలేదు. ఉద్యమంలో హింస చెలరేగితే అనేక ఇతర సందర్భాలలో జనం ఆవేశాలను చల్లార్చిన తరవాతనే ముందుకు కదిలారు. తాను హిందువునే కానీ భారత సమాజం మత సమాజంగా ఉండకూడ దంటారు. సంపన్నులైన వారు సమాజ సంపదకు ధర్మకర్తలుగా వ్యవహరించి, ఇతరులను ఆదుకోవాలం టారు. మొత్తం మీద ఉద్యమానికి నైతికతను జోడించడం ద్వారా, కొత్త రాజకీయ వ్యూహరచన చేశారు గాంధీ.నాటి అతివాద హైందవ శక్తులు, కమ్యూనిస్టులు కూడా ఎవరి కారణాలకు వారు ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి విముఖంగా ఉన్న కాలంలో, గాంధీ క్విట్ ఇండియా నినాదానికి సిద్ధపడ్డారు. దేశవిభజన మాత్రం గాంధీ చరిత్రలో ఓ మచ్చగా మిగిలింది. దక్షిణాఫ్రికా నుంచి వెనక్కు వచ్చిన గాంధీ, ఆ వెంటనే భారత జాతీయోద్యమంలో ప్రవేశించారు. తాను అక్కడ అవమానానికి గురైన తరవాత ఈ తెల్లవారి అహంకారాన్ని అణచివేసేందుకు భారత జాతీయ ఉద్యమంలో కీలకభూమిక కావాలన్న సంకల్పంతోనే

# నేతల చేతిలో రాజకీయ 'లడ్డూ'!

తిరుపతి:కులతత్వంతో కూడిన ఆంధ్ర రాజకీయాల్లోకి మతతత్వ రాజకీయాలు ప్రవేశించాయి తిరుపతి 'లడ్డు వివాదం' తొలి సంకేతం. పూర్వపు ఆంధ్రప్రదేశ్ భార త్ లో తొలి భాషాపరమైన రాష్ట్రంగా చరిత్ర పుస్తకాల్లో చోటు చేసుకున్నది. తెలుగు వారి పంథా అనుసరిస్తూ గుజరాతీలు, మహారాష్ట్రీయులు, కన్నడిగులు, పంజాబీలు, ఇతర భాషా వర్గాలు భాష ప్రాతిపదికపై తమ సొంత పరిపాలన, రాజకీయ ప్రాంతాలు సాధించుకోగలిగారు. భాష ప్రాతిపదికపై ఆంధ్రప్రదేశ్ ఏర్పాటులో భారత జాతీయ కాంగ్రెస్ (ఐఎన్‌సి), ఆ సమయంలో భారత్‌లో అతిపెద్ద రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) ఉమ్మడి వ్యూహం అనుసరించింది. ఏళ్లు గడచిన తరువాత భాష ద్వారా ఏకమైన ప్రాంతాన్ని విభజిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం మొదటి రౌండ్ చెదిరిపోయిన ఎన్టీ రామారావు తన పార్టీకి తెలుగు దేశం పార్టీ (టిడిపి) అని నామకరణం చేయడం ద్వారా భాషాపరమైన మనోభావంతో తెలుగు వారిని మళ్లీ సమైక్యపరచే యత్నం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ(జెఎస్‌పి) అధిపతి పవన్ కల్యాణ్ ఒకప్పుడు లాటిన్ అమెరికన్ మార్క్సిస్ట్ హీరో, యువ దిగ్గజం చేగువేరా అభిమాని. పవన్ కల్యాణ్ ఇటీవలి వరకు ఎర్ర ఉత్తరీయం ధరించి, కమ్యూనిస్టలతో కలసి సాగుతూ తన మార్క్సిజం వల్ల లబ్ధి పొందారు. ఆయన అకస్మాత్తుగా కాషాయ ఉత్తరీయానికి మారారు. ఆయన ఇప్పుడు శంఖం పూరిస్తూ, తిరుపతి తిరుమల దేవస్థానం (టిటిడి) ఆలయంలో నెయ్యి కల్తీ వివాదాన్ని రాజకీయం చేస్తున్నారు. నెయ్యికి సంబంధించి లోపభూయిష్ట నిర్వహణ జరిగిందా లేక దాని కొనుగోలులో ఉద్దేశపూర్వక అవినీతి చోటుచేసుకుందా అనే అంశం కాస్తా రాజకీయ మతపరమైన వివాదంగా మారింది. వ్యూహకర్త అయిన తన ఉప ముఖ్యమంత్రి కన్నా వెనుకబడరాదని భావించిన ఒకింత కలవరపాటుతో ఉన్న చంద్రబాబు నాయుడు మతపరమైన ప్రచారాన్ని తలకెత్తుకున్నారు. హిందు మనోభావాలను ఈ విధంగా అవమానించినందుకు 'మైనారిటీల మిత్రుడు' జగన్‌మోహన్ రెడ్డిని ఆయన నిందించారు. మతపరమైన ఉద్రేకాలను లేవదీసినప్పుడు భారతీయ జనతా పార్టీ (బిజెపి) మిన్నకుండగలదా? హిందువుల నుంచి హిందుత్వను కాపాడేందుకు రెండు తెలుగు రాష్ట్రాల్లో బిజెపి కార్యకర్తలు ముందుకు రాసాగారు. భగవంతుడు తనను, మానవులను రక్షించడంలో ఇక ఎంత మాత్రం ఆధారపడదగినవాడు కాదు. మానవులు, అందునా రాజకీయ పవర్ బ్రోకర్లు దేవుళ్లను కాపాడవలసిన అవసరం ఉంది. సమకాలీన రాజకీయ చరిత్రలో మొట్టమొదటిసారిగా మతాన్ని ఆంధ్రుల కులతత్వ రాజకీయాల్లోకి తీసుకురావడం జరిగింది. ఈ మొత్తం వివాదం ఒక నివేదిక చుట్టూ తిరుగుతోంది. టిటిడి సరఫరా చేసిన నెయ్యిలో కల్తీ జరిగి ఉండవచ్చునని ఆ నివేదిక సూచించింది. ఇది కొత్త సమస్య కాదు. గతంలో నేతిలో వంటనూనెల కల్తీ నమూనా పరీక్షలో బయటపడిన తరువాత అటువంటి సరకులను తిరస్కరించారు, తిప్పిపంపేవారు. ఏళ్లు గడుస్తున్న కొద్దీ నెయ్యిలో అటువంటి నూనె కల్తీ గురించి పలు ఫిర్యాదులు దాఖలయ్యాయి. అయితే, ఈ ఏడాది ప్రథమంగా అటువంటి కల్తీ మళ్లీ బహిర్గతమైనప్పుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మరింత ధ్రువీకరణ నిమిత్తం నెయ్యి శాంపిల్‌ను గుజరాత్ కేంద్రంగా గల జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి మండలి (ఎన్‌డిడిబి)కి పంపింది. నెయ్యిలో వంటనూనె కల్తీ జరిగిన ఎన్‌డిడిబి విశ్లేషణ సూచించింది. అయితే, ఈ వివాదంలో ఆసక్తికరమైన కొత్త మలుపు, ఒక అసాధారణ చర్యగా 'జంతు కొవ్వు లక్షణాలు కనిపించే అవకాశం' ఉందని బోర్డు తన నివేదికలో ఒక లైన్ చేర్చడం. ఏదైనా ఆధారన్నీ ఇంత వరకు చూపలేదు. అటువంటి కల్తీ అవకాశం ఉందని సూచించడం అటువంటి కల్తీని ధ్రువీకరించేందుకు కాదు. మరి ఎటువంటి ఆధారన్నీ చూపకుండా ఈ 'అవకాశం' ఉందని సూచించడం అవసరమని ఎన్‌డిడిబి ఎందుకు భావించిందో సమాధానం రావలసిన ప్రశ్న. రాజకీయ మతతత్వ కొలిమి రాజేసేందుకు సిద్ధంగా ఉన్నప్పుడు అటువంటి నాయకులు పట్టించుకోవడం ఎందుకు? హిందు మనోభావాలను కించపరచారని ఆరోపించడం ద్వారా తన వ్యతిరేకి జగన్మోహన్ రెడ్డిని (జగన్ మోహన్ రెడ్డి క్రైస్తవ మతస్థుడిని గుర్తుంచుకోండి) దెబ్బ తీసేందుకు చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తుంటే, బిజెపికి మరింత సన్నిహితుడై, నాయుడుపై ఒత్తిడి తెచ్చేందుకు పవన్ కల్యాణ్ ప్రయత్నించవచ్చు. నాయుడు కుమారుడు నారా లోకేష్ ఉత్థానాన్ని అడ్డుకుంటూ, ఆంధ్రా రాజకీయాల్లో తన ప్రతిపత్తిని సుదృఢం చేసుకునేందుకు పవర్ కల్యాణ్ రాజకీయ క్రీడ ఆడుతున్నారు. మూడు భాగస్వామ్య కూటమి పక్షాలు టిడిపి, బిజెపి, జెఎస్‌పి పాత్ర ఉన్న అధికార రాజకీయ క్రీడలో తిరుపతి లడ్డు రాజకీయంగా మారింది. కుల తత్వంతో



కూడిన ఆంధ్ర రాజకీయాల్లోకి మతతత్వ రాజకీయాలు ప్రవేశించేందుకు తిరుపతి 'లడ్డు వివాదం' తొలి సంకేతం. పూర్వపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారత్‌లో తొలి భాషాపరమైన రాష్ట్రంగా చరిత్రలో పుస్తకాలు చోటు చేసుకున్నాయి. తెలుగు వారి పంథా అనుసరిస్తూ గుజరాతీలు, మహారాష్ట్రీయులు, కన్నడిగులు, పంజాబీలు, ఇతర భాషా భాషా ప్రాతిపదికపై తమ సొంత పరిపాలన, రాజకీయ ప్రాంతాలు సాధించగలిగారు. భాష ప్రాతిపదికపై ఆంధ్రప్రదేశ్ ఏర్పాటులో భారత జాతీయ కాంగ్రెస్ (ఐఎన్‌సి), ఆ సమయంలో భారత్‌లో అతిపెద్ద రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) ఉమ్మడి వ్యూహం అనుసరించింది. ఏళ్లు గడచిన తరువాత భాష ద్వారా ఏకమైన ప్రాంతాన్ని విభజిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం మొదటి రౌండ్ చెదిరిపోయిన ఎన్టీ రామారావు తన పార్టీకి తెలుగు దేశం పార్టీ (టిడిపి) అని నామకరణం చేయడం ద్వారా భాషాపరమైన మనోభావంతో తెలుగు వారిని మళ్లీ సమైక్యపరచే యత్నం చేశారు. నేషనల్ ఫ్రంట్ పేరుతో అఖిల భారత రాజకీయ కూటమికి ఎన్‌టిఆర్ అధినేత అయినప్పుడు తెలుగువారి ఆత్మగౌరవం జాతీయ స్థాయిలో పుంజుకుంది. పివి నరసింహారావు దక్షిణాది నుంచి భారత తొలి అయినప్పుడు ఆ భావన మళ్లీ ప్రాచుర్యం పొందింది. ఎన్‌టిఆర్, పివిఎన్‌ఆర్ ఉభయులూ అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి కేంద్రీకరించిన సెక్యులర్ నేతలు. మతతత్వ రాజకీయాలు రాష్ట్రంలో వేళ్లూనుకోవడానికి ఎవ్వరూ అనుమతించలేదు. జనాన్ని సమైక్యంగా కట్టిపడేసే భాష సమర్థం కుల రాజకీయాల రంగ ప్రవేశంతో దుర్బలమైంది. తెలుగు ప్రముఖులు రెడ్డి, కమ్మ, కాపు, వెలమ, రాజు మధ్య అధికారం, సంపద కోసం పోరాటం తెలుగు రాజకీయాల్లో కులం ప్రాముఖ్యం పెరగడానికి సహకరించింది. తెలంగాణ కొత్త రాష్ట్రంలో ప్రముఖుల మధ్య రాజకీయ విభజన తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్‌ఎస్)పై ఆధిపత్యం ఉన్న వెలమలు, కాంగ్రెస్ పార్టీలో తిరిగి సారథ్యం సాధించిన రెడ్ల మధ్య కనపడింది. కుదించుకుపోయిన ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ పోరు రెడ్డి ఆధిపత్యం గల వైఎస్‌ఆర్ కాంగ్రెస్, కమ్మ ప్రాబల్యం గల టిడిపి మధ్య సాగుతోంది. ఈ కుల ఆధారిత రాజకీయ రంగంలో బిజెపి తన పకడ్బందీ మతతత్వ రాజకీయాలతో ప్రవేశించింది. భూస్వాములు హైదరాబాద్ నిజాముల ఆధిపత్యం రోజుల నాటి హిందుముస్లిం విభజన చరిత్ర దృష్టి బిజెపి తెలంగాణలో సులభంగా ప్రవేశించగలిగింది. సమైక్య ఎపిలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం స్థానిక రాజకీయ కుమ్ములాటల్లో ఈ అంతర్గత మతపరమైన ఉద్రిక్తతలను ఉపయోగించుకుంది. రాజకీయాల్లో మతతత్వ ప్రాబల్యం క్షీణతకు ఎన్‌టిఆర్ శకం సహకరించింది. కానీ, గడిచిన దశాబ్దంలో జాతీయ స్థాయిలో బిజెపి ఉత్థానంతో మతం తెలంగాణలో పెద్ద ఎత్తున రాజకీయాల్లోకి ప్రవేశించింది. తెలంగాణలో రాజకీయాలు ఎల్లప్పుడూ మతపరమైన ధోరణిలోనే సాగగా, ఆంధ్ర ప్రాంతం చాలా వరకు ఆ ప్రభావానికి దూరంగా ఉన్నది. ఆంధ్ర ప్రాంతంలో కూడా ముస్లిం మైనారిటీలు స్థానిక సాంఘిక, సాంస్కృతిక జీవనంలో మరింతగా మిళితమైపోయారు. ఇంకా ఉన్నత వర్గం ముస్లింలలో అనేక మంది తెలుగును సులభంగా మాట్లాడగలుగుతున్నారు. కానీ తెలంగాణలోని ముస్లింలలో అధిక సంఖ్యాకులు ఆ భాష మాట్లాడేందుకు ఇప్పటికీ ఇబ్బంది పడుతున్నారు. ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరూ అభివృద్ధి, సంక్షేమం వైపే దృష్టి కేంద్రీకరించారు. వారు మత జ్వాలలు రగిల్చేందుకు ఇంత వరకు ఆసక్తి చూపలేదు. బిజెపి ఆ పని కోసం సిద్ధంగా ఉండగా, కృత్రిమ మార్క్సిజం నుంచి కృత్రిమ మతతత్వానికి పవన్ కల్యాణ్ మారడం ఒక విధమైన విరక్తితో స్వప్రయోజనం కోసం వేసిన రాజకీయ పిల్లిమొగ్గ కావచ్చు. ఈ అంతం అవుతుందా లేక తెలుగు రాజకీయాలను మతతత్వంగా మారుస్తుందా అనేది వేచి చూడవలసి ఉంటుంది.

# అరసవిల్లిలో మూలవిరాట్‌ను తాకిన సూర్య కిరణాలు

శ్రీకాకుళం, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లి దేవాలయంలో శ్రీ సూర్యనారాయణ స్వామి మూలవిరాట్‌ను సూర్యకిరణాలు తాకాయి. లేలేత కిరణాలు పంచద్వారాలను దాటి గాలిగోపురం మధ్య నుంచి ఆదిత్యుని తాకిన దృశ్యాలను చూసి భక్తులు పులకించిపోయారు. ఉదయం 6.05 గంటలకు కొన్ని నిమిషాలపాటు ఆవిష్కృతమైన ఈ అద్భుతాన్ని వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారురు. బుధవారం కూడా స్వామివారి మూలవిరాట్‌ను సూర్యకిరణాలు తాకే అవకాశం ఉందని పండితులు తెలిపారు. ఏటా రెండు సార్లు ఇలాంటి అద్భుతం ఆవిష్కృతమవుతుంది. ప్రతిఏటా మార్చి 9, 10 తేదీల్లో.. అలాగే అక్టోబర్ నెల 1, 2 తేదీల్లో భక్తులకు కనువిందు చేస్తుంది. ఆదిత్యుని విగ్రహంపై పడిన లేలేత కిరణాలు దర్శనమివ్వడంతో జన్మధన్యమైందంటూ భక్తులు సూర్యభగవానుడికి ప్రత్యేక పూజలు చేశారు. సూర్యకిరణాలు తాకే సమయానికి సూర్యనారాయణమూర్తిని దర్శించుకుంటే అంతా మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. ఎప్పటినుంచో ఈ అద్భుతాన్ని చూడాలనుకున్నామని.. ఇప్పుడు ఆ భాగ్యం తమకు దక్కడం సంతోషంగా ఉన్నదని పలువురు భక్తులు చెప్తున్నారు.

# తెలంగాణ ఉద్యమంలో ముందున్న గాంధీ

హైదరాబాద్, నేటి ఆధునిక సమాజంలో గాంధీ ఉద్యమ పంథాను ఎంచుకున్న కారణంగానే ప్రత్యేక తెలంగాణ సాధ్యం అయ్యింది. దేశంలో ఎక్కడైనా ఇప్పుడు గాంధీ సూచించిన గ్రామీణ ఉద్యమాన్ని తాము ముందుకు తీసుకుని వెళుతున్నామని నేతలు కూడా ప్రకటిస్తున్నారు. ఈ మధ్య గాంధీకి తగిన గౌవరం దక్కడం లేదని కూడా అంటున్నారు. తెలంగాణ ఉద్యమం సాంతం గాంధేయ మార్గంలోనే నడిచింది. అహింసామార్గంలో కేవలం నిరసనలు, అరెస్టలతో ఉద్యమాన్ని గాంధీ అహింసామార్గంలో పయనించేలా చేయడంలో ఉద్యమకారులు కృతకృత్యులయ్యారు. అయితే ఆనాడు గాందీకి ఎదురైన సంఘటనలు తెలంగాణ ఉద్యమంలోనూ కానవచ్చాయి. బలిదానాలు ఇందులో ప్రధానంగా చెప్పుకోవాలి. తెలంగాణ కోసం ఎలుగెత్తిన ఎందరో యువకిశోరాలు తమ జీవితాలను త్యాగం చేశారు. ఉద్యమంలో పాల్గొన్న కెసిఆర్ కావచ్చు, ప్రొఫెసర్ కోదండరామ్ కావచ్చు..యాత్ తెలంగాణ ప్రజలు గాంధీ అనుసరించిన అహింసామార్గంలోనే ముందుకు సాగారు. అందుకే ఎక్కడా హింసకు తావులేకుండా ఉద్యమం సాగి విజయం సాధించింది. ఇది ప్రపంచానికి మరోమారు గాంధీ గొప్పతనానికి నిదర్శనంగా నిలిచింది. గాంధీ పేరు ఎత్తుకున్న తర్వాత ప్రభుత్వాలు ఏమీ చేయలేక పోయాయి. పైగా ప్రజలు స్వచ్ఛందంగా, స్వేచ్ఛగా రోడ్లపైకి వచ్చి ఉద్యమించారు. ఇది మన కళ్ల ముందు జరిగిన చరిత్ర. ఈ ఉద్యమం విజయం సాధించింది. 1952 కానీ, 1969 ఉద్యమాల్లో గాంధీ సిద్ధాంత ప్రస్తావన లేదు. అందు వల్ల నాటి ప్రభుత్వాలు ఆనాటి ఉద్యమాన్ని అణిచివేయగలిగాయి. ఈ సారి ఉద్యమంలో గాంధీ ముందు వరుసలో ఉన్నారు. గాంధీ సిద్ధాంత ఆధార ఉద్యమమని ఆచరణ ద్వారా ఉద్యమ నాయకత్వం చూపించింది. అందువల్ల తెలంగాణకు పోరాటాలే తప్ప విజయాలు లేవు అనే వేదనను తొలగించిందీ గాంధీ మార్గమే. కేజ్రీవాల్ వంటి వారు రాజకీయాల్లోకి వచ్చి ముఖ్యమంత్రి అయ్యారు. ఈయనకూ స్ఫూర్తి గాంధీనే. ఆయన చేసిన ఆందోళనలు, ధర్నాలన్నీ గాంధేయ మార్గంలోనే సాగాయి. ఎక్కడ హర్తాళ్ చేసినా గాంధీనే స్ఫూర్తిగా తీసుకున్నారు. మొత్తంగా కేజ్రీవాల్ వెంట ఢిల్లీ నడిచింది. కానీ వారిని నడిపించింది గాంధీనే. అందుకే కేజ్రీవాల్ అవినీతి వ్యతిరేక ఉద్యమంలో అన్నా హజారేతో కలసి ఉద్యమించి విజయం సాధించారు. హింసను, ప్రతీకారేచ్ఛను ఆదర్శంగా చూపించే సినిమాలను ఆరాధించే జనం దృష్టిలో అహింస పెద్ద ఆదర్శం కాదు. కానీ అహింసా పద్దతుల్లో పోరాటం నిజజీవితంలో మాత్రం హీరోజయిజంగానే నిలబడుతుందని తెలంగాణ ఉద్యమం నిరూపించింది. తెలంగాణ ఉద్యమంలో రక్తం చిందకుండా నాయతక్వం ముందుకు సాగాలన్న నిర్ణయానికి గాంధీ ఆచరణెళి ప్రేరణ.

# స్వచ్ఛత స్వయం సమృద్ధితోనే గ్రామీణ వికాసం

హైదరాబాద్, గ్రామాల అభివృద్ధికి దేశంలో ప్రతిపాదించిన గ్రామప్రణాళిక నమూనా లన్నీ కూడా గాంధీ స్ఫూర్తితోనే తీసుకున్నవని గుర్తించాలి. గ్రామాల అభివృద్ధితో పాటు స్వచ్ఛత సాధించడానికి ప్రజలను ఆలంబనగా చేసుకుని పాలకులు ముందుకు సాగుతున్నారు. గ్రామాల్లో ప్రజల మధ్య హింస లేకుండా ప్రశాంత వాతావరణం తీసుకుని రావాలన్న బలమైన సంకల్పం మహాత్ముడికి ఉండేది. అందుకే ఆయన విజయం సాధించారు. తొలితరం నాయకుల్లో గాంధీ ప్రభావం ఉంది. అందుకే వారు చేపట్టే కార్యక్రమాలు విజయవంతం అవుతూ వచ్చాయి. గాంధీ స్ఫూర్తితోనే అనేక గ్రామాలు అభివృద్దిలో ముందుకు సాగుతున్నాయి. పల్లెలను అభివృద్ధి నమూనాలు చేయాలన్న సంకల్పం వెనక బలమైన కారణం ఇదే. ప్రజలను అభివృద్దిలో భాగస్వామ్యం చేస్తే పనులకు ఢోకా ఉండదని మహాత్ముడిని ఆదర్శంగా తీసుకుని ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని గ్రహించి దిశానిర్దేశం చేస్తున్నారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత, రైతుల అభివృద్ధి, గ్రామీణ వృత్తులకు పూర్వ వైభవం తీసుకున రావడం వంటి అనేక కార్యక్రమాలన్నీ గాంధీ స్ఫూర్తితో నడుతుస్తున్నామని ప్రధాని మోడీ పదేపేద చెబుతున్నారు. పల్లెల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక వెనక గ్రామాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. పల్లె పచ్చని చెట్లతో, స్వచ్ఛంగా కళకళలాడాలంటే అందరి సహకారం అవసరం. అలాగే ప్రతి ఒక్కరూ పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాల్సి ఉంది. ఆర్థిక సంఘం, ఉపాధి నిధులు ఉపయోగించి గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళితే గాంధీ కోరుకున్న గ్రామ స్వరాజ్యం వికసిస్తుంది. ఇకపోతే అందర్నీ కలుపుకుపోయేలా కార్యాచరణ ఉండాలి. ఈ దేశంలో విద్వేషాలు రగలొద్దు.. విద్వేష రాజకీయాలను గ్రహించి యువత అప్రమత్తంగా ఉండాలి. ఈ దేశం చాలా గొప్ప దేశం. సహనశీలత దేశం. అవసరమైన సందర్భాల్లో త్యాగాలకు సిద్ధపడే దేశం. పోరాటాలతో ముందుకు పోయే దేశం. అందర్నీ కలుపుకుపోయేటటువంటి అద్భుతమైన దేశం. పూలబోకే లాంటి గొప్ప దేశం. ప్రేమతో బతికేటటువంటి ఈ దేశంలో కొద్దిమంది దుర్మార్గులు.. వాళ్ల స్వార్థ, నీచ ప్రయోజనాల కోసం విషబీజాలు నాటే ప్రయత్నాలు చేస్తున్నారు. అది ఏ రకంగా కూడా సమర్థనీయం కాదు.. ఏ రకంగా కూడా సమాజానికి మంచిది కాదు. ఈ భారతదేశం విద్యార్థులుగా, యువకులుగా ఈ దేశాన్ని గొప్ప దేశంగా తీర్చిదిద్దుకునే కర్తవ్యం యువత మీద ఉంది. విద్యతో పాటు సామాజిక విద్యను కూడా పెంపొందించుకోవాలి. పుట్టిపెరిగిన గ్రామాలను తీర్చిదిద్దుకునే బాధ్యత కూడా యువత

# టార్గెట్ తలపతి.. ఉదయనిధి పదవి వెనక బిగ్ స్కెచ్




హైదరాబాద్,ఉదయనిధి స్టాలిన్‌కు ఈ పదవి ఇవ్వడం వెనుక షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ ప్లాన్‌లు చాలానే వేశారు సీఎం స్టాలిన్. ద్రవిడ పాలిటిక్స్‌కు ప్రాణం అయిన తమిళనాడులో స్థానిక ప్రత్యర్థులకు చెక్ పెట్టడానికి అవసరమైన అన్ని సిద్ధాంతాలను అమలు చేశారు. ఇక, కొత్తగా రాజకీయ ఆరంగేట్రం చేయబోయే దళపతి విజయ్‌ను తట్టుకొని నిలబడటానికి ఈ స్టెప్ అత్యవసరంగా మారింది. అందుకే, ఉదయనిధి పదవి వెనుక భారీ వ్యూహం కనిపిస్తుంది.ద్రవిణ పాలిటిక్స్‌కు ప్రధాన కేంద్రంగా ఉన్న తమిళనాడు రాజకీయాల్లో స్థానిక పార్టీలకే ప్రాధాన్యం ఉంది. దీనికి భిన్నంగా, 40 ఏళ్లలో బీజేపీ నుండీ ఇటీవలే ఓ నాయకుడు బలమైన నాయకత్వంతో ముందుకొచ్చారు. కె.అన్నామలై దూకుడును చూసి తమిళ రాజకీయాలు రూపుమారుతుందని అనుకున్నారు. గతేడాది, ఉదయనిధి స్టాలిన్, సనాతన ధర్మంపై వివాదస్పద వ్యాఖ్యలు చేసిన సంఘటనను కేంద్ర స్థాయిలో రచ్చ రచ్చ కూడా చేశారు. సనాతన ధర్మాన్ని కరోనా, మలేరియా, డెంగ్యూ లతో పోల్చడంతో ఉదయనిధి విమర్శలపై తమిళనాడులో పొలిటికల్ వార్ జరిగింది. ఇక, సనాతన ధర్మం సామాజిక న్యాయానికి విరుద్ధమని.. దీన్నీ సమూలంగా నాశనం చేయాలంటూ చెప్పిన ఉదయనిధి వ్యాఖ్యలు కోర్టులకు కూడా ఎక్కాయి. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని కామెంట్స్ చేసిన స్టాలిన్.. కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి.. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆహ్వానించకుండా బీజేపీ ప్రభుత్వం విస్మరించడం సనాతన ధర్మంలోని వివక్షకు ప్రతిరూపం అని కూడా అన్నారు.ఉదయనిధి సనాతన ధర్మం వివాదంపై నాడు ప్రధానీ మోడీ కూడా స్పందించారు. స్టాలిన్ చేసిన వ్యాఖ్యలకు సరైన విధంగా స్పందించాలని మంత్రులకు కూడా దిశా నిర్దేశం చేశారు. ఇలా దేశవ్యాప్తంగా రేగిన దుమారంతో హిందూ సంఘాల నేతలు ఉదయనిధిని టార్గెట్ చేశారు. ఆయన్ను చెప్పుతో కొడితే పది లక్షలు ఇస్తామని ఒకరంటే, ఆయన తల తీసుకొస్తే పది కోట్లు ఇస్తానని ఒకరన్నారు. అయితే, మీరు ఏమనుకున్నా, నా మాటలు వెనక్కు తీసుకునేదే లేదనీ, చట్టపరంగానైనా సమర్థించుకుంటానని అన్నారు ఉదయనిధి స్టాలిన్. సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడం కొనసాగిస్తామని అన్నారు. అలాగే, తాను చేసిన వ్యాఖ్యల్ని కొందరు వక్రీకరిస్తున్నారని.. తాను కుల బేధాలు నశించాలని అన్నట్లు పేర్కొన్నారు. కేవలం హిందుత్వలోనే కాకుండా అన్ని మతాల్లో కూడా ఈ భేదాలు పోవాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఏది ఏమైనా, బీజేపీ చేసిన రాజకీయ రచ్చ మాత్రం తమిళనాడులో పెద్దగా పండలేదు.ఇక, తమిళ సూపర్ స్టార్ విజయ్ 2026లో తన ఎన్నికల అరంగేట్రం చేయనున్న తరుణంలో.. ఉదయనిధి స్టాలిన్ హోదాను మార్చడం అతని స్థాయిని పెంచుతుందనడంలో సందేహం లేదు. ఈ పరిణామం డిఎంకె రాజకీయ యంత్రాంగానికి కూడా మద్దతునిస్తుంది. అతన్ని బలీయమైన నెక్ట్ జనరేషన్ రాజకీయవేత్తగా చేస్తుంది. సంప్రదాయ ద్రవిడ పార్టీలు డీఎంకే, అన్నా డీఎంకేలకు పోటీగా దళపతి విజయ్ టీవీకే పార్టీ ప్రారంభించిన కొద్ది కాలానికే ఈ పరిణామం చోటుచేసుకుంది. యువ ఓటర్లలో విజయ్‌కున్న పాపులారిటీకి విరుగుడు కోసం ఉదయనిధిని ఉన్నత లీడర్‌గా చూపించడం డీఎంకేకు తప్పనిసరి అయ్యింది. దీని కోసం, సీఎం స్టాలిన్ చాలా ఎత్తుగడలు అమలు చేశారు. దీంతో పార్టీలో అన్నివర్గాల నుంచి ఉదయనిధికి మద్దతు లభించినట్లైంది. ఇక, రాష్ట్ర అసెంబ్లీకి మరో ఏడాదిన్నరలో ఎన్నికలు జరగనున్న తరుణంలో ఉదయనిధి గ్రాఫ్ పెంచడం.. దళపతి విజయ్‌కు గట్టి పోటీగా మార్చడం ఆవశ్యకమయ్యింది.నిజానికి, లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకే నేతృత్వంలోని కూటమి అన్ని స్థానాల్లో విజయం సాధించి అద్భుత ప్రదర్శన చేసిన తర్వాత ఉదయనిధికి ఈ అవకాశం వచ్చింది. అలాగే, డిఎంకె సీనియర్ నాయకులైన టిఆర్ బాలు, దురై మురుగన్‌ల కుమారులు రాష్ట్ర ప్రభుత్వంలోనూ, కేంద్రంలోనూ అధికార పదవుల్లో ఉండడంతో ఎవరూ తిరుగుబాటు బావుటా ఎగురవేసే పరిస్థితి లేదు. ఇక, స్టాలిన్ అన్న అళగిరి నుండి కానీ, కనిమొళి నుండి గానీ వచ్చే ఇబ్బందులు కూడా కుటుంబంలోనే సద్దుమణిగాయి. డిఎంకె పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా స్టాలిన్ నిర్ణయం అనివార్యమయ్యింది. నిజానికి, జయలలిత మరణానంతరం అన్నాడీఎంకేలో ఏం జరుగుతుందో ముందే ఊహించిన స్టాలిన్ ఈ ఎత్తుగడను కూడా ముందే నిర్దేశించుకున్నారన్న అభిప్రాయాలు కూడా లేకపోలేదు. ఎడప్పాడి పళనిస్వామి తన పదవీ కాలాన్ని నిలబెట్టుకున్నప్పటికీ, జయలలిత హయాంలో అన్నాడీఎంకేను నియంత్రించిన ముగ్గురు నేతలు – వీకే శశికళ, ఓ పన్నీర్‌సెల్వం, టీటీవీ దినకరన్‌ల పతనం, వాగ్వివాదాలతో పార్టీ దెబ్బతినడం కూడా తమిళ రాజకీయ నేతలకు తెలుసు. అందుకే, స్టాలిన్ తన వారసుడికి కిరీటం పెట్టాలనుకున్నప్పుడు రాజకీయ భవిష్యత్తు దృష్ట్యా అంతా సమర్థించారు.నిజానికి, లోక్‌సభ ఎన్నికలకు ముందే ఉదయనిధిని ఉప ముఖ్యమంత్రిగా చేస్తారని ఊహాగానాలు వచ్చాయి. అయితే, సీఎం స్టాలిన్.. తన రాజకీయ ప్రత్యర్థులకు వారసత్వ పాలన, బంధుప్రీతిని ఛాన్స్‌గా ఇవ్వాలనుకోలేదు. అయితే, ఇప్పుడు అవసరంగా మారిన తరుణంలో ఈ స్టెప్ తీసుకున్నట్లు అర్థమవుతుంది. 2021 అసెంబ్లీ, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఉదయనిధి పార్టీ తరఫున స్టార్ క్యాంపైనర్‌గా మారారు. అతని ఎన్నికల ప్రసంగాలు కాకలు తీరిన రాజకీయ నాయకుల్లా కాకుండా, సాధారణ పక్కింటి అబ్బాయిగా ఓటర్లను ఆకర్షించాడు. ప్రజల్లోకి దూసుకెళ్లి వాళ్లలో ఒకడిగా ఉండే శైలిని అలవర్చుకున్నాడు. ఈ శైలి, 2026 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఉదయనిధి క్యాంపెయినింగ్‌లో స్టార్ డమ్‌ను తీసుకొస్తుందనడంలో సందేహం లేదు. ఆ విధంగా, 2026 నాటికి ఉదయనిధి డీఎంకే పార్టీలో సరికొత్త ఉదయానికి తెరలేపడానికి సిద్ధమవుతాడని, సీఎం స్టాలిన్ విశ్వాసంతో ఉన్నారు. ఇక, రాబోయే కాలంలో ఉదయనిధి రాజకీయ ప్రయాణం ఎలా సాగుతుందో భవిష్యత్ నిర్ణయిస్తుంది.

# గులాబీ తోటలో కలుపు అంట్లు .. శ్రేణుల్లో జోష్

హైదరాబాద్,ఉద్యమ బాట వదిలి అధికార వ్యామోహంతో కొందరు భారాస మాజీ నేతల వ్యవహరిస్తున్న తీరును శ్రేణులు తీవ్రంగా నిరసిస్తున్నాయి. ఎప్పుడో రానున్న అసెంబ్లి ఎన్నికలు ఇప్పుడే వచ్చేస్తున్నట్టు హడావుడి చేస్తూ అధిష్టానం చుట్టూ చక్కర్లు కొడుతున్న ఈ నేతలు పార్టీని ఏనాడు పట్టించుకోలేదని వారు విమర్శిస్తున్నారు. త్వరలో జరగనున్న స్థానిక సమరంలో కదనోత్సాహంతో రంగంలోకి దిగి శ్రేణులను సమాయత్తం చేయాల్సింది పోయి హైదరాబాద్‌లో పార్టీ పెద్దల దృష్టిలో పడడానికి నానా హంగామా చేస్తున్నారని దుయ్యపడుతున్నారు. నియోజకవర్గాల్లో కేడర్‌ను రక్షించుకోవాల్సింది పోయి ఇప్పటి నుంచే అధిష్టానంను ఒప్పించి, టిక్కెట్ హామీ పొందడం కోసం తాపత్రయపడడాన్ని శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. ఇటువంటి ఊసరవెల్లులను మళ్లి దగ్గరకు చేరనిస్తే అహోరాత్రులు పార్టీని అంటిపెట్టుకుని పోరాటాలే ఊపిరిగా బరిలో నిలుస్తున్న అసలు సిసలు కార్యకర్తలకు అన్యాయం చేసినట్టేనని వారు వాపోతున్నారు.ఇంతలోనే ఎంత మార్పు! తెలంగాణ అసెంబ్లికి ఎన్నికలు జరిగి ఏడాది కూడా కాలేదు. ఎన్నో హామీలను ఇచ్చి అధికా రంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆయా హామీలను నెరవేర్చడంలో విఫలమైందని భారాస ఆరోపిస్తోంది. దీనికితోడు హైడ్రా, ఆపరేషన్ మూసీ కార్య క్రమాలతో విపక్షాల ఆందోళనలకు ము ఖ్యంగా భారాసకు రాష్ట్రవ్యాప్తంగా మంచి ఊపు తెచ్చిందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ నేపథ్యంలో, గత ఎన్నికల్లో పరాజయంపాలై ఇంటికే పరిమితమైన కొందరు భారాస నేతలు మళ్లి తెరపైకి వచ్చి హడావుడి చేస్తున్నారని శ్రేణుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. పదేళ్లు పదవులు అను భవించి, కేడర్‌ను ఏమాత్రం పట్టించు కోకుం డా, పార్టీని పట్టించు కోకుండా స్వార్థ రాజకీయాలు చేసిన ఆయా మాజీ భారాస ప్రజాప్రతి నిధులు మళ్లి రాజధానిలో మేము న్నామ ంటూ హడావుడి చేస్తుండ డంపై ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు మండిపడుతున్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందన్నది అలా ఉంచితే, భారాసకు చెందిన అగ్రనాయకులు కేటీఆర్, హరీష్ రావులు మళ్లి పార్టీని క్రియాశీలకంగా మార్చడంలో కృతకృత్యులయ్యారని రాజకీయ విశ్లేషణలు సాగుతు న్నాయి. ఇదే సమయంలో హైడ్రాపై వచ్చిన ఆరోపణలు, ఆపరేషన్ మూసీ దెబ్బతో ఒకింత అసంతృప్తి వ్యక్తమవు తుండడం వాస్తవ మేనన్నది వారి వాదన. అవకాశాలను అందిపుచ్చుకున్న భారాస చక్కగా ఉపయో గించుకుని తీవ్రస్థాయిలో ఆందోళనలకు ఆధ్వర్యం వహిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ నియోజ కవర్గాల్లో ఓటమి చెందిన బీఆర్ఎస్ ద్వితీయశ్రేణి నాయకత్వం, క్రియా శీల కార్యకర్తలు అలుపెరుగని పోరాటం చేస్తూ అగ్ర నేతలిరువురికీ అండగా నిలుస్తున్నారు. అయితే, మళ్లి ఒక్కసారిగా భారాస తెరపైకి దూసుకు రావడంతో ఓటమి చెందిన కొందరు మాజీ నేతలు తిరిగి మీడియా ముందు హడావుడి చేస్తున్నారని శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వారి వ్యవహార శైలిని తీవ్రంగా నిరసిస్తున్నాయి.




జిమ్మిక్కులు మొదలు

ఎన్నో అవమానాలు, ఆటుపోట్లను ఎదుర్కొన్న ప్పటికీ, కేటీఆర్, హరీష్‌లు ప్రతి క్షణం జనంలో ఉంటూ వారి కష్టనష్టాలలో పాలుపంచుకుంటూ వస్తున్నారని, దీనికితోడు హామీల అమలులో కాంగ్రెస్ వైఫల్యంతోపాటు ఇటీవల రాష్ట్రంలో సంభవించిన పలు పరిణామాలను అందిపు చ్చుకుని కేటీఆర్, హరీష్‌రావుల నేతృత్వంలో భారాస ఆందోళనలను ఉధృతం చేసింది. దీంతో మళ్లి%ఎ% మాజీలు రంగంలోకి దిగారు. అదే చెక్కభజన చేస్తూ అధిష్టానం కనుసన్నల్లో పడేందుకు నానా ప్రయత్నాలు చేస్తుండడం గమనించిన శ్రేణులు అవాక్కవుతున్నాయి. ఎన్నికలు ఎప్పుడొచ్చినా గెలుస్తాం%ఔ% ఫీల్డ్ వర్క్ అవసరం లేదు. హైదరాబాద్‌లో పార్టీ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నా%ఔ% జనం మళ్లి. కేసీఆర్ వైపు చూస్తున్నారు ఆయన పాలనను గుర్తు చేసుకుంటున్నారు.బీఫామ్ ఇస్తే చాలు, జనం ఓటెత్తి గెలిపిస్తారంటూ తెగ సంబరపడిపోతున్నారని కార్యకర్తలు విమ ర్శిస్తున్నారు. పైగా, రాజధానిలో అధినేతల దృష్టిలో పడితే చాలు, టిక్కెట్ పట్టేసి అధికారంలోకి వచ్చేస్తామని బిల్డప్‌లిస్తూ నానా హంగామా చేస్తుండడం వారిని మరింత ఆగ్రహానికి గురిచేస్తోంది. ఇన్నాళ్లూ నియోజకవర్గ సమస్యలను పాతరేసి, కార్యకర్తలను గాలికొదిలేసి ఈ హంగామాలేం టంటూ శ్రేణులు నిలదీస్తున్నాయి.ఇక ఎన్నికలు వచ్చేసినట్టేనని, తాము గెలిచిపోవడం ఖాయమని చెబుతూ ఇక బీఫామ్‌లను అధిష్టానం ఇవ్వడమే తరువాయన్నట్టు వ్యవహరిస్తున్నారని, ఇది దారుణమని కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కేసీఆర్ సంక్షేమాభివృద్ధి ప్రభుత్వాన్ని ఇటువంటి చేష్టలతోనే మట్టిగరిపిం చారని, తిరిగి అదే పద్ధతిలో ఇప్పుడు దాపురించారని దుయ్యబ డుతున్నారు. గత పదేళ్లలో ఎన్నో పదవులను హాయిగా అనుభవించి పార్టీ ఓటమి చెందగానే హైదరాబాద్ భవనాల్లో సేదదీరుతూ మళ్లి సమయం అనుకూలించగానే రంగంపైకి వస్తున్న ఇటువంటి నేతలను దూరంగా పెట్టాలని, జనహితం కోసం విపక్షంలోను, కష్ట కాలంలోనూ పార్టీని అంటిపెట్టుకుని అధిష్టానానికి అండదండలు అందిస్తున్న క్రియాశీల నాయకులను పట్టించుకోవాలని కేడర్ అగ్రనాయకత్వాన్ని కోరుతోంది.

# ఇరాన్ అటాక్ వేళ..యారో మిస్సైల్ వ్యవస్థలు ఎలా పని చేశాయి?

న్యూఢిల్లీ: ఇజ్రాయిల్ వద్ద ఉన్న వైమానిక రక్షణ వ్యవస్థ బలమైంది. కానీ మంగళవారం రాత్రి ఇరాన్ .. క్షిపణుల వర్షం కురిపించింది. మరి ఆ దాడిని ఇజ్రాయిల్ ఎలా తిప్పికొట్టింది. ఇజ్రాయిల్ వద్ద ఉన్న రక్షణ వ్యవస్థలు అన్నీ సక్రమంగా పనిచేశాయా. కొన్ని క్షిపణులు జనావాసాలపై పడినట్లు తెలుస్తోంది. ఐరాన్ డోమ్ అన్ని రాకెట్లను అడ్డుకోలేకపోయినట్లు వార్తలు వస్తున్నాయి. నిన్న రాత్రి జరిగిన దాడిలో.. ఇజ్రాయిల్ రక్షణ వ్యవస్థ ఓ సవాల్‌గా మారింది. దశలవారీగా ఉన్న రక్షణ వ్యవస్థకు ఇరాన్ శల్యపరీక్ష పెట్టింది.ఇజ్రాయిల్ వద్ద ఉన్న రక్షణ వ్యవస్థల్లో ఐరన్ డోమ్ చాలా ఫేమస్. షార్ట్ రేంజ్ రాకెట్లను ఐరన్ డోమ్ సమర్థవంతంగా అడ్డుకోగలదు. గత ఏడాది నుంచి హమాస్, హిజ్‌బొల్లా ప్రయోగిస్తున్న షార్ట్ రేంజ్ రాకెట్లను ఐరన్ డోమ్ నిలువరించింది. కానీ ఒకవేళ లాంగ్ రేంజ్ మిస్సైళ్లతో దాడి చేస్తే, అప్పుడు ఇజ్రాయిల్ ఆ దాడుల్ని ఎలా తిప్పికొట్టగలదు. వాటిని ఎదుర్కొనేందుకు ఇజ్రాయిల్ వద్ద ఇతర యుద్ధ పరికరాలు ఉన్నాయి.డేవిడ్స్ స్లింగ్ క్షిపణ వ్యవస్థ మరో కీలకమైన రక్షణ వ్యవస్థ. మీడియం నుంచి లాంగ్ రేంజ్ రాకెట్లను డేవిడ్స్ స్లింగ్ క్షిపణి వ్యవస్థ అడ్డుకోగలదు. వీటితో పాటు బాలిస్టిక్, క్రూయిజ్ మిస్సైళ్లను కూడా డేవిడ్స్ స్లింగ్ నిలువరించగలదు. ఇక లాంగ్ రేంజ్ బాలిస్టిక్ మిస్సైళ్ల విషయానికి వస్తే, వాటిని అడ్డుకునేందుకు ఇజ్రాయిల్ వద్ద యారో 2, యారో 3 ఇంటర్‌సెప్టార్లు ఉన్నాయి. లాంగ్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణులు.. భూ వాతావరణానికి అవతల ప్రయాణించగలవు. అయితే ఇటీవల యెమెన్‌లోని హౌతీ రెబల్స్ వాడిన బాలిస్టిక్ క్షిపణులను యారో2, యారో 3 క్షిపణి వ్యవస్థలు కూల్చివేశాయి.గత ఏప్రిల్‌లో ఇరాన్ దాడి చేసిన సమయంలో.. ఇజ్రాయిల్ తన వద్ద ఉన్న అన్ని రకాల ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను వినియోగించింది. అయితే మంగళవారం రాత్రి జరిగిన



దాడిలో.. డేవిడ్స్ స్లింగ్, యారో2,3, క్షిపణులు కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. నిన్నటి దాడికి చెందిన కొన్ని వీడియోల్లో.. చాలా సంఖ్యలో మిస్సైళ్లు.. ఇజ్రాయిల్ రక్షణ వ్యవస్థను దాటి వెళ్లినట్లు తెలుస్తోంది.ఐరన్ డోమ్ సుమారు 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న మిస్సైల్‌ను అడ్డుకోగలదు. ఇక ఆల్టిట్యూడ్ విషయంలో.. ఆ క్షిపణి వ్యవస్థ.. భూమికి 10 కిలోమీటర్ల ఎత్తులో ప్రయాణించే షార్ట్ రేంజ్ రాకెట్లను అడ్డుకోగలవు. డేవిడ్స్ స్లింగ్ క్షిపణి వ్యవస్థ సుమారు 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాకెట్‌ను గుర్తించగలదు. 15 కిలోమీటర్ల ఎత్తులో ప్రయాణించే మీడియం నుంచి లాంగ్ రేంజ్ మిస్సైళ్లను అది అడ్డుకోగలదు. యారో మిస్సైల్ రక్షణ వ్యవస్థ సుమారు రెండువేల కిలోమీటర్ల దూరంలో ఉన్న టార్గెట్‌ను గుర్తించగలదు. యారో సిస్టమ్ సుమారు వంద కిలోమీటర్ల ఎత్తులో ప్రయాణించే లాంగ్ రేంజ్ బాలిస్టిక్ మిస్సైళ్లను కూడా నేలకూల్చగలదు.

# ఇరాన్ మూల్యం చెల్లించక తప్పదు..



టెల్ అవీవ్: ఇరాన్ దాడులపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్రంగా స్పందించారు. ఇరాన్ భారీ తప్పిదానికి కారణమని ఆయన అన్నారు. దీనికి ఇరాన్ తగిన మూల్యం చెల్లించుకుంటోందని. ఇరాన్‌లోని నిరంకుశ పాలనను అంతం చేసి ప్రజలకు స్వేచ్ఛ కల్పిస్తామని చెప్పారు.ఇరాన్ క్షిపణుల దాడి తర్వాత జెరూసలెంలో అధికారులతో భద్రతా కేబినెట్ సమావేశంలో ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఉన్నారు. ఈ సందర్భంగా నెతన్యాహు మాట్లాడుతూ.. ఇరాన్ చర్యలు మొత్తం మధ్య ఆసియానే ప్రమాదంలోకి నెట్టేసిందని అన్నారు. మధ్య ఆసియా యుద్ధంలోకి తీసుకువచ్చినట్లు సమాచారం. దీనికి ఇరాన్‌కు తగిన గుణపాఠం చెబుతామని. పోరాడతాం.. కచ్చితంగా గెలిచి తీరుతామని.ఇరాన్ దాడులపై ఇజ్రాయెల్ ఆర్మీ చీఫ్ కూడా తీవ్రంగా స్పందించారు. ఇరాన్‌పై విరుచుకుపడతామని హెచ్చరించారు. ఇరాన్ వైపు నుంచి 180 మిస్సైల్స్ వచ్చాయని.. వీటిలో దాదాపు నిర్వీర్యం చేశామని. ఈ క్షిపణుల్లో కొన్ని భూమిపైకి చేరుకుని విధ్వంసం సృష్టించిందని చెప్పారు. ఏ స్థాయిలో నష్టం జరిగిందో అంచనా వేస్తున్నామని చెప్పారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత ముదిరాయి. ఇజ్రాయెల్-హమాస్, హెజ్బొల్లా మధ్య జరుగుతున్న యుద్ధంలో ఇప్పుడు ఇరాన్ కూడా ప్రత్యక్షంగా దిగింది. మంగళవారం సుమారు 500 క్షిపణులు, రాకెట్లతో ఇజ్రాయెల్‌పై విరుచుకుపడింది. దీంతో టెల్ అవీవ్ బాంబుల మోతతో దద్దరిల్లింది. పలు భవనాలు, వ్యాపార సంస్థలు దెబ్బతిన్నాయి. పౌరులు సురక్షిత ప్రాంతాలలో ఉండాలని ఇజ్రాయల్ హెచ్చరికలు జారీ చేసింది. వేలాది మందిని బాంబులకు తరలించింది. దాడులను అడ్డుకోవడానికి తన రక్షణ వ్యవస్థను సిద్ధం చేసింది. లెబనాన్‌లో హెజ్బొల్లా నేతల మరణాలకు ప్రతీకగా ఇరాన్ ఈ దాడులకు దిగింది.

# 'మూసీ'లో అసలేం జరుగుతోంది..



హైదరాబాద్ :మూసీ పరివాహక ప్రాంతంలో కూల్చివేతల అంశం రేవంత్ సర్కార్ కు తలనొప్పిగా మారింది. ఓ వైపు బాధితుల ఆందోళనలు, మరో వైపు ప్రతిపక్షాల నిరసనలు, ఇంకో వైపు హైకోర్టులో విచారణతో ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై ప్రభుత్వం ఆలోచనలో పడింది. అయితే.. ప్రభుత్వం చెబుతున్న దానికి క్షేత్ర స్థాయిలో జరుగుతున్న దానికి పొంతన లేకపోవడంతోనే ఈ పరిస్థితి తలెత్తిందన్న చర్చ సాగుతోంది. సామరస్యపూర్వకంగా నిర్వాసితులను ఒప్పించిన తర్వాతనే కూల్చివేతలు ఉంటాయని అధికారులు చెబుతుండగా.. క్షేత్ర స్థాయిలో మార్కింగ్ కు వెళ్లిన సిబ్బంది మాత్రం అత్యుత్సాహం ప్రదర్శించారన్న వార్తలు వస్తున్నాయి. రెండు మూడు రోజుల్లో కూల్చివేతలు ఉంటాయన్నట్లుగా వారు ప్రవర్తించారన్న ఆరోపణలు ఉన్నాయి. బాధితుల ఆందోళనకు ఇదే కారణమని తెలుస్తోంది.

అసలేం చేస్తారు?

మరో వైపు ప్రభుత్వం కూడా తాము మూసీ చుట్టూ ఏం చేయబోతుందనే అంశంపై క్లారిటీ ఇవ్వకపోవడంపై కూడా విమర్శలు వస్తున్నాయి. మూసీ రివర్ ఫ్రంట్ డవలప్మెంట్ ద్వారా ఏఏ కార్యక్రమాలను చేపడుతారు? ఎలాంటి నిర్మాణాలు చేస్తారు? మూసీకి ఇరు వైపులా ఎంత వరకు నిర్మాణాలను తొలగిస్తారు? ఆ అభివృద్ధిలో నిర్వాసితులకు ఏమైనా భాగస్వామ్యం కల్పిస్తారా? అన్న అంశంపై ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టమైన ప్రకటన రాలేదు. మూసీ అభివృద్ధికి సంబంధించి ఎలాంటి డీపీఆర్ ను సైతం ఇప్పటివరకు విడుదల చేయలేదు. ఇవన్నీ గందరగోళానికి దారి తీశాయన్న చర్చ సాగుతోంది.

మూసీ కూల్చివేతలు చేసేదెవరు?

మొన్నటి వరకు మూసీ పరివాహక ప్రాంతంలో కూల్చివేతలను హైడ్రాకు అప్పగించారన్న ప్రచారం జోరుగా సాగింది. ఇందుకు సైతం పెద్ద పెద్ద మిషన్లను సైతం హైడ్రా అధికారులు సమకూర్చుకుంటున్నారన్న వార్తలు వచ్చాయి. మీడియా, సోషల్ మీడియా కథనాలు, ప్రతిపక్షాల విమర్శలు అన్నీ హైడ్రా చుట్టూనే సాగాయి. కానీ నిన్న సడన్ గా హైడ్రా విడుదల చేసిన ప్రకటన అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. మూసీ కూల్చివేతలకు తమకు ఎలాంటి సంబంధం లేదని హైడ్రా కమిషనర్ పేరు మీద ప్రకటన రావడంపై జోరుగా చర్చ సాగుతోంది. ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా ఉందన్న అభిప్రాయం హైడ్రా ప్రకటనతో వ్యక్తం అవుతోంది.

పరిహారం ఎంత? ఎలా?

మూసీ పరివాహక ప్రాంతాల్లో మూడు రకాల నిర్మాణలు ఉన్నాయి. మూసీ రివర్ బెడ్, బఫర్, ఎఫ్టీఎల్ ఇలా మూడు ప్రాంతాల్లో నిర్మాణాలను తొలగిస్తారన్న ప్రచారం సాగుతోంది. అయితే.. ఇందులో మూసీ రివర్ బెడ్ లో నిర్మించుకున్న వారిలో మెజార్టీ కుటుంబాలు ప్రభుత్వం అందించే డబుల్ బెడ్రూం ఇళ్లలోకి వెళ్లేందుకు రెడీగా ఉన్నాయి. మరికొందరు మాత్రం తాము వెళ్లమని స్పష్టం చేస్తున్నారు. వీరి విషయం పక్కన పెడితే.. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు చేసుకున్న వారికి పరిహారం ఎలా ఇస్తారనే అంశంపై ప్రభుత్వం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. వీరంతా స్థలాలు కొనుక్కుని, ప్రభుత్వం నుంచి అన్ని రకాల అనుమతులతో నిర్మాణాలు చేసుకున్నారు. దీంతో తాము కష్టపడి కట్టుకున్న ఇళ్లను వదిలి వెళ్లడానికి వారు ససేమిరా అంటున్నారు. ప్రభుత్వం తీరుపై వీరు భగ్గుమంటున్నారు. మీరే (ప్రభుత్వమే) అనుమతి ఇచ్చి.. మీరే అక్రమం అంటారా? అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీవితాంతం కష్టపడి కట్టుకున్న గూడును ఎలా నేలమట్టం చేస్తారంటూ కన్నీరు పెట్టుకుంటున్నారు.

బ్యాంక్ లోన్ల పరిస్థితి ఏంటి?

ఇప్పటి వరకు ఇక్కడ ఒకో ఇళ్లు ధర రూ.50 లక్షల నుంచి కోట్ల వరకు కూడా పలికింది. అనేక మందికి బ్యాంక్ లు లోన్లు కూడా ఇచ్చాయి. అయితే.. డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామంటే వీరు ఖాళీ చేసే పరిస్థితి కనిపించడం లేదు. వీరికి పరిహారం పెంచే అవకాశం ఉందన్న చర్చ సాగుతోంది. అయితే.. ఎంత పెంచుతారు? ఏ ప్రాతిపదికన పెంచుతారు? బ్యాంక్ లోన్ల పరిస్థితి ఏంటి? అన్న అంశంపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన రాలేదు. ఇది కూడా గందరగోళానికి మరో కారణంగా మారింది. ప్రభుత్వం నుంచి స్పష్టమైన, సానుకూల ప్రకటన వచ్చే వరకు ఈ గందరగోళం, ఆందోళనలు ఇలాగే కొనసాగే అవకాశం ఉంది.

# హైదరాబాద్‌లో డిజెలపై నిషేధం

హైదరాబాద్,నగరంలో డిజెలు, ఫైర్ క్రాకర్స్‌లపై నిషేధం విధిస్తూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ మంగళవారం ఆ దేశాలు జారీ చేశారు. నగర పరిధిలో ఇప్పటి నుంచి మతపరమైన ర్యాలీల్లో డిజేలు, ఫైర్ క్రాక ర్స్ ఉపయోగించవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇ చ్చారు. భారీ శబ్దాలతో డీజేలు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని హైదరాబాద్ వాసులు వరుసగా పోలీసులకు ఫిర్యాదులు చేయడంతో దీనిపై నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ దృష్టిసారించారు. ఈ క్రమంలోనే నగరంలోని రాజకీయ పా ర్టీల ప్రతినిధులు, అన్ని మతాల పెద్దలతో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకున్నారు. చర్చల సమయంలో డిజేలు, ఫైర్‌క్రాకర్స్ వల్ల న గరం లో గతంలో జరిగిన సంఘటనల గురించి హైదరాబాద్ సిపి ప్రతినిధులకు వివరించారు. తర్వా త డిజేలపై నిషేధంపై ప్రభుత్వ నిర్ణయానికి పం పారు. ప్రభుత్వం నుంచి డిజే, ఫైర్ క్రాకర్స్‌పై ఆ దేశాలు రావడంతో వాటిని నిషేధిస్తు ఆదేశాలు జారీ చేశారు. అయితే సౌండ్ సిస్టమ్‌లను పరిమి తస్థాయిలో అనుమతిస్తున్నట్లు



వెల్లడించారు. సౌండ్ సిస్టమ్ పెట్టడానికి కూడా పోలీస్ క్లియరె న్స్ తప్పనిసరని స్పష్టం చేశారు. నాలుగు జోన్లలో సౌండ్ సిస్టమ్‌లు పెట్టడానికి డెసిబిల్స్‌ను నిర్దేశి స్తూ కొత్త మార్గదర్శకాలు జారీ చేశారు.జనావాసాల ప్రాంతంలో ఉదయం 55 డెసిబెల్స్‌కు మించి పెట్టరాదని తెలిపారు. అలాగే రాత్రి వేళల్లో 45డెసిబెల్స్‌కు మించరాదని పేర్కొన్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com